మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

తెలుగు దినపత్రిక
# సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి

గురువారం 5 డిసెంబరు 2024 | పేజీలు 8



- ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండండి
- ప్రతిపక్షాల మాటలు ప్రజలు నమ్మొద్దు
- ఇచ్చిన ప్రతి హామీని కాంగ్రెస్ పార్టీ నెరవేరుస్తుంది
- ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు

# రైతంగాన్ని అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యం



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** రైతాంగాన్ని అభివృద్ధి చేయడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని తెలంగాణ రాష్ట్ర ఎక్సైజ్, టూరిజం శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు అన్నారు. బుధవారం కల్వకుర్తి పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ చైర్మన్, పాలకవర్గం పదవి ప్రమాణోత్సవ కార్యక్రమానికి మంత్రి జూపల్లి ముఖ్య అతిథిగా హాజరయ్యారు, ఈ సందర్భంగా ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అధ్యక్షతన జరిగిన ప్రమానోత్సవ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ గా ఉమా మనీలా సంజివ్ యాదవ్, తో పటు 14 మంది పాలకవర్గాన్ని ప్రమాణ స్వీకారోత్సవం చేయించారు, అంతకుముందు మార్కెట్ చైర్మన్ ఉమా మానిలా సంజీవ్ యాదవ్ ఆధ్వర్యంలో పట్టణంలో భారీ ర్యాలీ తో మంత్రి, ఎమ్మెల్యే కు ఘన స్వాగతం పలికారు, శాలువ, బొకేతో మంత్రిని సత్కరించి గొర్రె పిల్లను బహూకరించారు, అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి జూపల్లి కృష్ణారావు మాట్లాడుతూ కొత్తగా ఏర్పడ్డ చైర్మన్, పాలకవర్గానికి మంత్రి శుభాకాంక్షలు తెలిపారు, పదవులకు గౌరవం కాదని, సీటుకు గౌరవం తెచ్చేలా మనం నడుచుకున్నప్పుడే ప్రజల్లో గౌరవం పెరుగుతుందన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం ఎలాంటి అవినీతికి తాగు లేకుండా పరిపాలన సాగిస్తుందని పేర్కొన్నారు, ఈ ప్రాంత ముద్దుబిడ్డ సీఎం రేవంత్ రెడ్డి పాలమూరు ఉమ్మడి జిల్లా నే శశ్యామలం చేయడమే లక్ష్యంగా కృషి చేస్తున్నారని తెలిపారు, ఒక పాలమూరు జిల్లాకే సంవత్సరానికి 20 వేల కోట్ల రూపాయలు అభివృద్ధికి



ఇవ్వడం జరుగుతుందని గుర్తు చేశారు, ఈ ప్రాంత రైతన్నలకు ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని తెలిపారు, గత ప్రభుత్వ తప్పిదాల వల్ల మిగులుగా ఉన్న రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రం గా చేసిన ఘనత కెసిఆర్ కే దక్కుతుందన్నారు, 70 ఏళ్ల కాంగ్రెస్ పాలనలో 70 వేల కోట్లు అప్పులు చేస్తే, కెసిఆర్ పదేండ్ల పాలనలో 8 లక్షల కోట్ల అప్పులకు 70 వేల కోట్లు నెల నెల వడ్డీలు కట్టే పరిస్థితి నెలకొందన్నారు, గత ప్రభుత్వంలో ఇచ్చిన ఏ హామీని సరిగ్గా అమలు చేయకపోవడమే కాకుండా ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారని దుయ్యబట్టారు, కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండే అభివృద్ధిపై ప్రణాళిక సిద్ధం చేసిందన్నారు, రెండు లక్షల రుణమాఫీ కూడా పూర్తిస్థాయిలో ప్రభుత్వం మాఫీ చేస్తుందని భరోసా ఇచ్చారు, రైతన్నలు ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు, పనిచేసే ప్రభుత్వానికి ప్రజలు పట్టం కట్టారని దేశానికి, రాష్ట్రానికి కాంగ్రెస్ పార్టీ శ్రీరామరక్ష అని ఎన్నికలు ఎప్పుడు వచ్చినా కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండాలని పిలుపునిచ్చారు, గాడిదను, గుర్రాన్ని ఒకే గాడికి కట్టేయొద్దని హితవ్ పలికారు, అబద్దాలతో రాజ్యమేలీనా కెసిఆర్ ఆ నలుగురికి ఉద్యోగాలు ఇచ్చారు తప్ప నిరుద్యోగులను పట్టించుకున్న పాపాన పోలేదన్నారు, కాంగ్రెస్ ప్రభుత్వం నిరుద్యోగుల పక్షాన నిలబడి దాదాపు 60 వేల ఉద్యోగాలు భర్తీ చేసినట్టు తెలిపారు, త్వరలో పేదలకు ఇద్దరమ్మా ఇళ్లను అందించేందుకు ఈనెల ఐదున ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెబ్సైట్ ను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు, ప్రతి నియోజవర్గాని కి 3వేల 5 వందల ఇండ్లను మంజూరు చేస్తున్నట్లు తెలిపారు, ప్రతి కుటుంబానికి రెండు లక్షల రుణమాఫీ జరిగిందని, కొన్ని అనివార్య కారణాల రుణమాఫీ కాలేదన్నారు, ప్రతి రైతుకు రుణమాఫీ చేసి తీరుతామన్నారు, రైతుల పండించిన వరి ధాన్యానికి 500 బోనస్ అందిస్తున్నామని పేర్కొన్నారు, ఎన్నికల్లో ఇచ్చిన ప్రతి హామీని నెరవేరుస్తున్నామని మంత్రి తెలిపారు, అనంతరం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి మాట్లాడుతూ కొత్తగా ఏర్పడ్డ పాలకవర్గానికి శుభాకాంక్షలు ఎమ్మెల్యే శుభాకాంక్షలు తెలిపారు, ఎలాంటి అవినీతికి

మిగతా 2లో

# పోలీసుల సంక్షేమానికి ఐఓసీఎల్ పెట్రోల్ బంకు నిర్మాణం

## - నిర్మాణానికి కృషి చేసిన జిల్లా ఎస్పీని అభినందించిన కలెక్టర్ బాదావత్ సంతోష్








**నాగర్‌కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్‌న్యూస్:** నాగర్ కర్నూల్ జిల్లా పోలీసుల సంక్షేమానికి జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్ అవసరమైన నిధులను వనరులను సమకూరుస్తూ పెద్దపీట వేస్తున్నారని నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని పోలీస్ స్టేషన్ స్థలంలో ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో నిర్మించిన పోలీసు సంక్షేమ పెట్రోల్ బ్యాంకును బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా జిల్లా ఎస్పీ గైక్వాడ్ వైభవ్ రఘునాథ్, సికింద్రాబాద్ ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ లిమిటెడ్ సంస్థ డియం సుదీప్త మిశ్రా, అదనపు ఎస్పీల లతో కలిసి నాగర్ కర్నూలు జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పోలీసుల సంక్షేమ ఇండియన్ ఆయిల్ పెట్రోల్ పెంపును ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మాట్లాడుతూ పోలీసు సంక్షేమానికి కొద్ది మొత్తంలో మాత్రమే నిధులు మంజూరు కావడంతో, జిల్లా పోలీసు శాఖను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు కొన్ని వాణిజ్య నిర్మాణాలు చేపట్టి, వచ్చిన ఆదాయంను పోలీసు సంక్షేమానికి అత్యవసర సమయాల్లో వినియోగించేందుకు అవసరమైన వనరులు,

మిగతా 2లో

# ప్రజా సంక్షేమమే పరమావధిగా ప్రభుత్వం పనిచేస్తుంది

## - ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి



**మహబూబ్ నగర్,మేజర్ న్యూస్:** ప్రజా సంక్షేమమే పరమావధి గా ప్రజా ప్రభుత్వం పనిచేస్తుంది అని స్థానిక ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్ రెడ్డి స్పష్టం చేశారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మహబూబ్‌నగర్ నియోజకవర్గానికి చెందిన 100 మంది లబ్ధిదారులకు సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ప్రజా ప్రభుత్వం నిన్నటికి సరిగ్గా సంవత్సరం కాలం పూర్తి చేసుకుందని, ఎన్ని అడ్డంకులు ఎదురైనా ఏ ఒక్క సంక్షేమ పథకం కూడా ఆపకుండా ప్రజలకు అందిస్తున్నామని ఆయన స్పష్టం చేశారు, మున్సిపల్ వైస్ చైర్మన్ షబ్బీర్ అహ్మద్, గ్రంథాలయ సంస్థ చైర్మన్ మల్లు నర్సింహ్మారెడ్డి, ముడా చైర్మన్ లక్ష్మణ్ యాదవ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బెక్కరి అనిత మధుసూదన్ రెడ్డి, డిసిసి ప్రధాన కార్యదర్శి సిరాజ్ ఖాద్రీ, హన్వాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వి.మహేందర్, కౌన్సిలర్లు ఖాజా పాషా, తిరుమల వెంకటేష్, రాషెద్, మోసిన్, జాజి మొగ్గ నర్సింహులు, లత శ్రీ లక్ష్మణ్ నాయక్, మునీర్, నాయకులు టంకర కృష్ణయ్య యాదవ్, బుద్దారం సుధాకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, నవనీత, వెంకటయ్య, బొట్టు శ్రీను, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామకృష్ణ, ఫయాజ్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు ఇమ్రాన్, ఎన్ఎస్యుఐ నవాజ్, మోయిజ్ పాల్గొన్నారు.

# సీఎం కప్ పోటీల్లో జిల్లాకు పేరు తీసుకురావాలి

## - జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ బేన్ షాలమ్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** సీఎం కప్ పోటీల్లో క్రీడాకారులు పాల్గొని రాష్ట్రస్థాయిలో ప్రతిభ చాటి నారాయణపేట జిల్లాకు పేరు తీసుకురావాలని జిల్లా రెవెన్యూ అదరపు కలెక్టర్ బేన్ షాలమ్ ఆకాంక్షించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్ లోని వి సి హాల్ లో రెవెన్యూ కలెక్టర్ అధ్యక్షతన సీఎం కప్ కి సంబందించిన సన్నాహక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశం లో రెవెన్యూ కలెక్టర్ మాట్లాడుతూ గ్రామ స్తాయిలో ఉన్న క్రీడాకారులు, యువత ను ప్రోత్సాహిం చడానికి సీఎం కప్ పోటీలను నిర్వహిస్తున్నారని, వాటిని ఉపయోగించుకుని గ్రామ పంచాయతీ, మండల, జిల్లా లో రాణించి, రాష్ట్రస్తాయి లో పాల్గొని నారాయణపేట జిల్లాకు పేరు తీసుకురా వాలని కోరారు. జిల్లాలో సమగ్ర కుటుంబ ఇంటింటి సర్వే డాటా ఎంట్రీని త్వరి తగతిన పూర్తి చేయాలని బేన్ షాలమ్ అధికారులను ఆదే శించారు. సమావేశంలో జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి వెంకటేష్ మాట్లాడుతూ గ్రామ పంచాయతి, మండల్ లెవెల్ లో ఆరు క్యాటగిరిలలో క్రీడా పోటీలు నిర్వహి స్తారని,జిల్లా లెవెల్ లో 20 క్రీడా అంశాల్లో పోటీలు నిర్వహిస్తారని తెలిపారు. రాష్ట్రస్థాయిలో 36 క్రీడ అంశాల్లో పోటీలు నిర్వహి స్తారని, ఈ నెల 7,8 తేదీల లో గ్రామీణ ప్రాంతాలలో ప్రాంతాలలో, 10 నుండి 12 వరకు మండల స్థాయిలో, 16,21జిల్లా స్థాయి

మిగతా 2లో

### మార్కెట్ డైరెక్టర్ కు ఘన సన్మానం.



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** కల్వకుర్తి రెవెన్యూ డివిజన్ పరిధిలోని వంగూర్ మండలంలోని అన్నారం గ్రామానికి చెందిన మెరుగు నారాయణరెడ్డి కల్వకుర్తి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ గా ఇటీవల నియమితులయ్యారు, ఈ సందర్భంగా బుధవారం కల్వకుర్తి పట్టణంలోని మార్కెట్ యార్డులో గ్రామ కాంగ్రెస్ నాయకులు, గ్రామ ప్రజలు శాలువాలతో నారాయణ రెడ్డిని ఘనంగా సత్కరించారు, మరెన్నో ఉన్నత పదవులు నారాయణ రెడ్డి భవిష్యత్తులో పొందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మెరుగు గోవర్ధన్ రెడ్డి, రంగారెడ్డి, కృష్ణారెడ్డి, నారిమల్ల వెంకట్ స్వామి, మెరుగు భాస్కర్ రెడ్డి, నారిమళ్ళ గోపాల్, నారిమళ్ల రాంచందర్, మెరుగు సుభాష్ రెడ్డి, దండుగుల నారాయణ తదితరులు ఉన్నారు.

### శివసేన రెడ్డి జన్మదిన వేడుకలు ఘనంగా జరుపుకున్న కాంగ్రెస్ నాయకులు




**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** వనపర్తి మండల పరిధిలోని పెద్దగూడెం గ్రామంలో బుధవారం రోజు రాష్ట్ర క్రీడా శాఖ చైర్మన్ కొత్తకాపు శివసేనారెడ్డి జన్మదిన వేడుకలు యువజన కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు రొయ్యల రమేష్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ కార్యకర్తలు కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు నిర్వహించారు.

### ఘనంగా అయ్యప్ప స్వామి పడిపూజ





**కోయిలకొండ మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన కోయిలకొండలో గురు స్వాములు మునేష్ స్వామి, వై విద్యాసాగర్ గౌడ్ స్వామి, శేఖర్ స్వామి ఆధ్వర్యంలో చెన్నకేశవు లుస్వామి సొంత ఇంటిలో అయ్యప్ప పడి పూజ ఘనంగా నిర్వహించారు. అనంతరం అయ్యప్ప స్వామిని వివిధ రకాల పూలతో ప్రత్యేక అలంకరణ చేయడం జరిగింది. అదేవిధంగా గ్రామం మొత్తం అయ్యప్ప స్వామి నమస్కారంతో మారు మోగింది. ఈ అయ్యప్ప స్వామి పూజకు గ్రామంలో ఉన్న అయ్యప్ప స్వాములు, ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## రుణాల పంపిణీలో లక్ష్య సాధనకు కృషి చేయాలి



- యువతను ప్రోత్సహించాలి,
- జిల్లా స్థాయి బ్యాంకర్ల సమావేశంలో జిల్లా కలెక్టర్,
- నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్

**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** రుణాల పంపిణీలో ఆయా రంగాలకు నిర్దేశిత లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించేందుకు బ్యాంకర్లు కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ప్రత్యేకించి పంట రుణాల పంపిణీకి అధిక ప్రాధాన్యత ఇవ్వాలని తెలిపినారు. బుధవారం సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో డిసిసిబి చైర్మన్ మామిళ్లపల్లి విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లాలోని బ్యాంకర్లు, సంబంధిత అధికారులతో డీసీసీ, డీఎల్ఆర్సీ సమావేశం నిర్వహించారు, జిల్లా కలెక్టర్ అధ్యక్షతన గత జూన్, సెప్టెంబర్ , త్రైమాసికంలో జిల్లా పనితీరును సమీక్షించడానికి సమావేశం నిర్వహించారు. 2024-25 కు సంబంధించి కేటాయించిన లక్ష్యాలు, సాధించిన ప్రగతి గురించి బ్యాంకుల వారీగా జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, సమీక్షించారు. జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్, మాట్లాడుతూ బ్యాంకర్లు, ఆయా రంగాల్లో పలు బ్యాంకులు లక్ష్యానికి అనుగుణంగా రుణాలు అందిస్తుండగా, మరికొన్ని బ్యాంకులు వెనుకంజలో ఉండిపోతున్నాయని అన్నారు. క్రమం తప్పకుండా సమీక్ష జరుపుతూ, 100 శాతం లక్ష్యాల సాధనకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ సూచించారు. ప్రభుత్వం వర్తింపజేసిన రుణమాఫీ ద్వారా అర్హులైన ప్రతి రైతు లబ్ది పొందేలా చూడాలన్నారు. వ్యవసాయ శాఖతో పాటు ఇతర పశు సంవర్ధక, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ , డిఆర్డిఏ తదితర శాఖలతో సమన్వయము చేసుకుని ప్రభుత్వ పథకాల కింద ఎంపికైన లబ్దిదారులకు సకాలంలో రుణాలు అందించి స్వయం ఉపాధికి చేయూతనివ్వాలని జిల్లా కలెక్టర్ సూచించారు. రుణాలు తీసుకున్న వారు యూనిట్లు స్థాపించారా లేదా అన్నది నిశితంగా పరిశీలించాలని సంబంధిత అధికారులకు సూచించారు. తదుపరి సమావేశం నాటికి పరిస్థితిలో స్పష్టమైన మార్పు కనిపించాలన్నారు. స్వయం సహాయక సంఘాలకు పూర్తి స్థాయిలో లింకేజీ రుణాలు పంపిణీ చేయాలని, సబ్సిడీ రుణాల పంపిణీలో జాప్యం చేయవద్దని జిల్లా కలెక్టర్ సూచించారు. వీధి వ్యాపారులకు విరివిగా ముద్ర రుణాలతో పాటు స్టాండ్ అప్ ఇండియా కింద రుణాలు అందించాలన్నారు. గ్రామీణ ప్రాంత యువతకు స్వయం ఉపాధి కోర్సుల్లో అందిస్తున్న శిక్షణను విజయవంతంగా పూర్తి చేసుకున్న అర్హులైన అభ్యర్థులకు యూనిట్ల స్థాపన కోసం రుణాలు అందించేందుకు బ్యాంకర్లు చొరవ చూపాలన్నారు. ఈ సమావేశంలో కలెక్టర్ దేవ సహాయం, డి ఆర్ డి ఎ పి డి చిన్న ఓబులేసు, డిపిఓ రామ్మోహన్ , ఎస్సీ సంక్షేమ అధికారి రాంలాల్, బీసీ సంక్షేమ శాఖ అధికారి కాజా నజీమ్ అలి ,లీడ్ బ్యాంక్ మేనేజర్ శ్రీనివాసులు, ఆయా బ్యాంకుల మేనేజర్లు మెప్మా, , డీఐసీ, కేవీఐసీ, ఆర్సీఐ, నాబార్డుతో పాటు జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రైతుల సంక్షేమం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిరంతర కృషి...

- జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి...
- బాలానగర్ మండలానికి మూడు సబ్స్టేషన్ల ఏర్పాటు పై మండల వాసుల హర్షం...
- మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే...





**బాలానగర్, మేజర్ న్యూస్ :** రైతుల సంక్షేమం కోసం సబ్స్టేషన్ల నిర్మాణాన్ని చేపడుతున్నట్లు జడ్చర్ల ఎమ్మెల్యే జనంపల్లి అనిరుద్ రెడ్డి తెలిపారు. బుధవారం ఈ మేరకు బాలానగర్ మండలంలోని నందారం, నేరళ్లపల్లి, గౌతాపూర్ గ్రామాలలో నూతనంగా నిర్మిస్తున్న సుమారు 10 కోట్ల రూపాయల నిధులతో నిర్మిస్తున్న సబ్ స్టేషన్ల నిర్మాణానికి స్థానిక నాయకులు, గ్రామస్తులతో కలిసి శంకుస్థాపన కార్యక్రమాన్ని చేపట్టారు. అలాగే గంగాధర్ పల్లి గ్రామంలో గ్రామ పంచాయతీ భవనానికి శంకుస్థాపన చేశారు. అనంతరం బాలానగర్ మండల కేంద్రంలో ప్రభుత్వ ఆసుపత్రిలో డయాలసిస్ సెంటర్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమాల అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ... రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని తెలిపారు. రైతన్నలకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడానికి ఈ సబ్స్టేషన్ల నిర్మాణాన్ని చేపట్టినట్లు వెల్లడించారు. బాలానగర్ మండలంలో నూటికి నూరుశాతం రైతులు బోరు బావులపై ఆధారపడి పంటలను సాగు చేస్తున్నారు. ఈ పంటలు సమృద్ధిగా పండాలంటే సాగునీరు ఎంతో ముఖ్యమని తెలిపారు. ఈ సాగునీరు భూగర్భ జలాలపై ఆధారపడి ఉన్నందున బోరు మోటర్లకు నిరంతరాయంగా విద్యుత్ సరఫరా చేయడానికి ఈ సబ్స్టేషన్లు నిర్మిస్తున్నామని తెలిపారు. అలాగే ఆయా గ్రామాల పరిధిలోని పరిశ్రమలు ఏర్పాటుకు అవసరమైన విద్యుత్ అందుబాటులో ఉండడానికి ముందు జాగ్రత్తగా ఈ సబ్ స్టేషన్ ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. అలాగే గ్రామాలలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడానికి బీటి రోడ్లు సిసి రోడ్లు అండర్ డ్రైనేజ్ పనులు చేపడుతున్నామని తెలిపారు. తమ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా ప్రభుత్వం అయినందున.. గెలిచిన ఒక సంవత్సరం లోపే మండలంలో దాదాపు 100 కోట్ల రూపాయలతో అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్నట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నాయకులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన చైర్మన్



**ఆలంపూర్ మేజర్ న్యూస్ :** మార్కెట్ యార్డ్ చైర్మన్ దొడ్డప్ప వైస్ చైర్మన్ కుమార్ మున్సిపల్ వైస్ చైర్మన్ సుజాత రామకృష్ణారెడ్డిలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సన్న రకాలకు బోనస్ 500 రూపాయలు, తేమశాతం 17, ఏ గ్రేడ్ వరి ధాన్యానికి 2320 రూపాయలు, సాధారణ వరి ధాన్యానికి 2300 రూపాయలు, వడ్ల కొనుగోలు కేంద్రాన్ని రైతులు సద్వినియోగం చేసుకోగలరు అని తెలిపారు. నాణ్యమైన ఉత్పత్తికి వడ్డేపల్లి మండలం పైపాడు , గ్రామం వరి ధాన్యం పండించడంలో ఎంతో ప్రసిద్ధి గాంచింది అని అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ బింగిదొడ్డి దొడ్డెప్ప పేర్కొనడం జరిగింది. జోగులాంబ గద్వాల జిల్లా వడ్డేపల్లి మండలం పైపాడు గ్రామంలో అధికారులతో కలిసి బుధవారం వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు . రైతులు పండించిన పంటను స్వయంగా కొనుగోలు కేంద్రానికి తీసుకువచ్చి విక్రయించాలన్నారు .కొనుగోలు కేంద్రం దగ్గర మధ్యవర్తులకు దళారులకు సంప్రదించకుండా నేరుగా రైతులు పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రానికి విక్రయించాలన్నారు .కొనుగోలు కేంద్రం దగ్గర ఎలాంటి సమస్యలు వచ్చినా తమ దృష్టికి తీసుకురావాలని అలంపూర్ మార్కెట్ యార్డ్ చైర్మన్ బింగిదొడ్డి దొడ్డెప్ప తెలిపారు. ఈ కార్యక్రమంలో వడ్డేపల్లి టౌన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు చిన్ని బాబు మైనార్టీ అధ్యక్షుడు మైనుద్దీన్ జయరామిరెడ్డి గోవింద్ ఈశ్వర్ మహిళా సంఘాల వారు కాంగ్రెస్ కార్యకర్తలు రైతులు పాల్గొనడం జరిగింది.

## పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలి..

- ప్రభుత్వ పాఠశాలను సందర్శించిన డీఈవో



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** పదో తరగతి విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని నాగర్ కర్నూల్ జిల్లా డీఈవో ఏ, రమేష్ కుమార్ తెలిపారు. జిల్లా కేంద్రంలో బాధ్యతలు తీసుకున్న తొలిరోజే కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ పాఠశాలను సందర్శించారు. పదవ తరగతి సిలబస్, ఫలితాల పెంపు, మధ్యాహ్న భోజనం, ఉపాధ్యాయులు, విద్యార్థుల హాజరు తదితర వాటిపై ఉపాధ్యాయులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. పాఠశాల వసతులు తదితర వివరాలపై ఉపాధ్యాయులతో సమీక్షించి అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఉపాధ్యాయుడు తరగతి గదిలో అర్థవంతంగా విద్యాబోధన చేసి 100% ఫలితాల సాధనకు కృషి చేయాలన్నారు. పదో తరగతి విద్యార్థుల తరగతి గదిలో గణిత సబ్జెక్ట్ లొ విద్యార్థుల సామర్థ్యాలను పరిశీలించి, గణిత సబ్జెక్ట్ ను డిఇఓ బోధించారు. గణితంలో పలువురు విద్యార్థుల సందేహాలను డిఇఓ నివృత్తి చేశారు, జిల్లాలో ఎవరైనా ఉపాధ్యాయులు పాఠశాలలకు సమయపాలన పాటించకుండా, పాఠశాలలకు అనధికారికంగా విధులకు డుమ్మా కొడితే శాఖ పరమైనచర్యలు తీసుకుంటామన్నారు, డీఈఓ వెంట ప్రభుత్వ పరీక్షల నిర్వహణ అధికారి రాజశేఖర్ రావు, కల్వకుర్తి ఎంఈఓ శంకర్ నాయక్, కార్యాలయ పర్యవేక్షకులు నాగేందర్ కుమార్, వెంకటేశ్వర్లు తదితరులు ఉన్నారు.

## రోడ్డు విస్తరణ కోసం విగ్రహాల తొలగింపు...



**కోస్గిమేజర్ న్యూస్:** జాతీయ రహదారి విస్తరణ పనులలో భాగంగా పట్టణంలోని శివాజీ చౌరస్తాలోని విగ్రహాలను తొలగించారు.బుధవారం నాడు పట్టణంలోని హిందూరాజ్య ఛత్రపతి శివాజి మహరాజ్, రాజ్యాంగ నిర్మాత బీఆర్ అంబేద్కర్ విగ్రహాలను తొలగించారు.కోస్గి పట్టణ అభివృద్ధిలో భాగంగా ప్రధాన కూడళ్లను విస్తీర్ణము చేయనున్న నేపథ్యంలో చౌరస్తా మధ్యలో ఉన్న రెండు విగ్రహాలను భారీ పోలీస్ బందోబస్తు మధ్య తొలగించి పోలీస్ స్టేషన్ లో భద్రపరిచారు. రోడ్డు విస్తరణ పనులు పూర్తి అయిన వెంటనే తిరిగి వాటిని యధావిధిగా ప్రతిష్టించాలని హిందు సంఘాలు,ఎమ్మార్పీఎస్ నాయకులు అధికారులను కోరారు.

## మానవత్వం చాటుకున్న మాజీ జడ్పీటీసీ

**- హెూండా యాక్టివా మూడు చక్రాల పెట్రోల్ బండి అందజేసిన**

**- మాజీ జడ్పీటీసీ కృష్ణ ప్రసాద్ యాదవ్,**



**చిన్నంబావి మేజర్ న్యూస్: :** మానవత్వం చాటుకున్న ఉమ్మడి మండల మాజీ జెడ్పిటిసి కృష్ణ ప్రసాద్ యాదవ్ రేమొద్దుల ఖథాలు చిన్నంబావి మండలం లక్ష్మీపల్లి గ్రామంలో కాళ్లు లేక భూమిని పట్టుకొని నడిచే మానపాడు శ్రీదేవి తన తండ్రి పెద్ద పోషన్న అనారోగ్య కారణంగా చనిపోవడం,అదేవిధంగా వాళ్ళను పెంచి పోషించాల్సిన వాళ్ళ కుటుంబానికి పెద్ద దిక్కుగా ఉన్న అన్న గురువయ్య లక్ష్మీపల్లి స్టేజి దగ్గర యాక్సిడెంట్ లో చనిపోవడం కుటుంబ భారమంత తల్లి ముత్తమ్మ మీద పడటం అనాథ అయినటువంటి చెల్లెలు తన అవసరాలకోసం బయటికి వెళ్లి ఏది తెచ్చుకునే పరిస్థితి లేనటువంటి శ్రీదేవి తల్లి పై ఆధారపడటం తల్లి చేతనైన పని చేస్తూ ఊర్లో కూలినాళ్ళు చేస్తూ బిడ్డను పోషించుకుంటూ వస్తుంది.ఆ కుటుంబం యొక్క దీన పరిస్థితిని చూసిన ఉమ్మడి వీపనగండ్ల మాజీ జెడ్పిటిసి కృష్ణ ప్రసాద్ యాదవ్ ఆమె చిన్న చిన్న పనులు చేసుకోవడం కూడా ఇబ్బందిగా ఉండడంతో వాళ్ళకి ఏదో రకంగా సహాయం చేయాలనే ఆలోచనతో కృష్ణ ప్రసాద్ యాదవ్ మరియు మిత్రుడు రేమొద్దుల ఖథాలు సహకారంతో హెూండా యాక్టివా మూడు చక్రాల పెట్రోల్ బండిని ఈరోజు ఆమెకు అందజేయడం జరిగింది.ఈరోజు ఆమె కోరిక నెరవేర్చినందుకు చాలా సంతోషంగా ఉంది నా యొక్క పరిస్థితిని చూసి నాకు సహాయం చేసిన కృష్ణ ప్రసాద్ యాదవ్ కి జీవితాంతం రుణపడి ఉంటానని మానపాడు శ్రీదేవి తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొప్పునూరు మాజీ సర్పంచ్ జంగ బీచుపల్లి యాదవ్, వడ్డేమాన్ బిచ్చన్న, గ్రామ కాంగ్రెస్ పార్టీ ఇటిక్యాల భాస్కర్ యాదవ్,పాటిమీద నీలయ్య యాదవ్,సత్యనారాయణ యాదవ్, వెంకట్ రాముడు యాదవ్, కృష్ణయ్య యాదవ్,చెన్నమౌని వెంకట్ రాముడు యాదవ్, పాటిమినీ మద్దిలేటి యాదవ్,మినిగే నాగేష్ నాయుడు, గోవుల రామకృష్ణ,సంపంగి భాస్కర్, గుజ్జుల నరసింహ నాయుడు, గ్రామ వ్యూహకర్త ఇటిక్యాల సురేష్ యాదవ్, పాటిమినీ మోహన్ యాదవ్ యువకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాద భరితంగా మారిన కల్వర్టు వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలి



**వంగూర్ మేజర్ న్యూస్ :** వంగూరు మండల కేంద్రం నుండి వెనమలపల్లి గ్రామానికి వెళ్లే మార్గమధ్యంలో ఉన్న కల్వర్టు ప్రమాద భరితంగా మారడంతో రాకపోకలకు ఇబ్బందిగా మారింది. దీంతో చుట్టుపక్కల గ్రామాల ప్రజలు వెంటనే బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని కోరుతున్నారు. గత ప్రభుత్వంలో వెనమలపల్లి గేటు నుండి వంగూరు మండల కేంద్రం వరకు బిటి రోడ్డు వేయడం జరిగింది. కానీ కల్వర్టు నిర్మాణం పనులు చేపట్టకుండా ఉండడంతో ఎంతోమంది ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. వెనమలపల్లి పరిసర గ్రామాల ప్రజలరాకపోకలకు కలిగే ఇబ్బందితో పాటు వంగూరు గ్రామ రైతులు పొలాల వద్దకు వెళ్లాలన్న తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం గావస్తున్న పెండింగ్ లో ఉన్న బ్రిడ్జి నిర్మాణం పై దృష్టి సారించకపోవడం పై పరిసర గ్రామాల ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. వర్షాకాలంలో కల్వర్టు పై నుండి వరద ఉధృతి సమయంలో చుట్టుపక్కల గ్రామాల ప్రజల రాకపోకలకు ఇబ్బందులు ఏర్పడడం పరిపాటిగా మారింది. వరద ఉధృతి తోనే గతంలో నిర్మించిన కల్వర్టు ప్రమాద భరితంగా మారింది. బ్రిడ్జి నిర్మా ణం చేపడితే ఎప్పటికీ రాకపోకలకు ఇబ్బందిగా ఉండదని ప్రజలు అభిప్రాయాన్ని వ్యక్తప రుస్తున్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు సంబంధిత అధికారులు ప్రత్యేక చొరవ చూపి బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. ఇట్టి విషయంపై సంబంధిత పంచాయతీరాజ్ శాఖ ఏఈ మణిపాల్ ను వివరణ అడగగా గత ప్రభుత్వంలో కల్వర్టు స్థానంలో వరద ఉధృతిని అంచనా వేసి బ్రిడ్జి నిర్మాణానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. కేంద్రం నుండి బ్రిడ్జి నిర్మాణానికి రెండు కోట్ల 15 లక్షల నిధులు మంజూరు అయినట్టు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ అనుమతి వచ్చిన తర్వాత అగ్రిమెంట్ పూర్తి అయిన వెంటనే పనులు ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయ జెండాను ఎగరేస్తాం...

**బిజెపి గెలుపును ఏ శక్తి ఆపలేదు..**

**బిజెపి రాష్ట్ర నాయకులు సబ్బిరెడ్డి వెంకటరెడ్డి. పురుషోత్తం రెడ్డి...**



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** స్థానిక సంస్థల ఎన్నికల్లో కాషాయ జెండాను ఎగరేస్తామని బిజెపి రాష్ట్ర నాయకులు సబిరెడ్డి వెంకటరెడ్డి రాచాల పురుషోత్తం రెడ్డి తెలిపారు. బుధవారం ఉదయం వనపర్తి మండలం చందాపూర్ గ్రామంలో బిజెపి జిల్లా పార్టీ ఆదేశానుసారం గ్రామంలోని మూడు పోలింగ్ బూత్ కమిటీలను మండల అధ్యక్షుడు వెంకటేష్ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా చిన్న నరసింహ వారాల రాఘవేందర్ పోలిముని శివ లను ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బిరెడ్డి వెంకటరెడ్డి సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆచరణకు సాధ్యం కానీ 6 మోసాలు 66 అబద్ధాల పేరిట అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ ప్రజలను నట్టేట ముంచిందని గత పార్లమెంటు ఎన్నికల్లో వనపర్తి నియోజకవర్గంలో 63 వేల ఓట్లు సాధించడం కాంగ్రెస్ పార్టీకి సరైనబీజేపీ యే సరైన ప్రత్యామ్నయం అని ప్రజలు గుర్తించారని ఆ దిశగా వనపర్తి నియోజకవర్గంలో రాష్ట్రంలోని మొదటి 10 స్థానాలలో నిలిచి 32 వేల సభ్యత్వాలు చేయడం జరిగిందని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ జెండా ప్రతి ఊరి గ్రామపంచాయతీపై ఎగిరే విధంగా కార్యకర్తలతో కృషి చేయాలని పేర్కొన్నారు.కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి జిల్లా అధికారులు వనపర్తి మండలం ఇన్చార్జి పెద్దిరాజు జిల్లా కార్యవర్గ సభ్యులు బాలరాజు రాజశేఖర్ ఎల్లా స్వామి రామకృష్ణ శివ డాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## పశు వైద్య శిబిరంలో గర్భకోశ వ్యాధి నివారణ పరీక్షలు.



**అలంపూర్ మేజర్ న్యూస్ :** జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ మండల పరిధిలోని భీమవరం గ్రామంలో తేదీ 04-12-2024, బుధవారం ఉచిత పశు వైద్య శిబిరంలో గర్భకోశ వ్యాధి, గాలికుంటు వ్యాధి మహబూబ్‌నగర్ జిల్లా పశుగణ సంస్థ సహకారంతో పశువైద్య %d% పశుసంవర్ధక శాఖ నిర్వహించి%ఱతీఱ. %గ్రామాల్లో వ్యవసాయం అభివృద్ధి కావాలంటే పశు సంపద తోడు ఉంటేనే కుటుంబాలు ఆర్థికంగా మేలు జరుగుతాయని పశు వైద్య, పశుసంవర్ధక శాఖ జిల్లా నోడల్ అధికారి డాక్టర్ జి.వెంకటనారాయణ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాల దిగుబడి పెంపుకు పాడి రైతులు నిత్యం పాడి పశువులకు సరైన పోషణ, పోషకాహారం, బలమైన దినుసులతో దానాన్ని తయారు చేసి అందించాలని అన్నారు. చుడి పశువులు కూడ తప్పకుండా గాలి కుంటూ నివారణ టీకాలు వేయించాలన్నారు. ఈ శిబిరంలో 10 ఆవులు, గేదెలు ? 35 ,మొత్తంగా 45 మందికి పశువులకు గర్భకోశ పరీక్షలు నిర్వహించి వాటికి తగిన మందులు అందజేసినట్లు ,57 మంది దూడలకు నట్టల నివారణ మందులు, 12 సాధారణ చికిత్సలు ఈ సందర్భంగా రాయితీపైన గడ్డి విత్తనాలు అందజేసినట్లు అధికారులు తెలిపారు. పాడి రైతులందరూ సద్వినియోగం చేయాలని ఆయన సూచించారు. ఈ శిబిరంలో అధికారులు జిల్లా నోడల్అధికారి డాక్టర్ జి.వెంకటనారాయణ మండల పశు వైద్యాధికారి డాక్టర్ శంకరయ్య, ఉండవెల్లి పశువైద్యాధికారి డాక్టర్ శిరీష, వెటర్నరీ అసిస్టెంట్ శాంతి, యుఘెందర్ గోపాలమిత్ర సూపర్ వైజర్ సూర్యారెడ్డి, అటెండర్లు ప్రకాష్, గోపాల మిత్రలు చిన్న స్వాములు, ప్రసాద్ గౌడ్ , మల్లేష్, ప్రకాష్ , లోకేష్ గ్రామ పాడి రైతులు పాల్గొన్నారు.

## చెరకు టన్నుకు 4 వేల రూపాయలు చెల్లించాలి

**- రైతులకు యాంత్రికరణ డ్రిప్ ఇరిగేషన్ సబ్సిడీ అందించాలి**

**- షుగర్ కేన్ కమీషనర్ కార్యాలయం వద్ద రైతుల ధర్నా**





**అమరచింత, మేజర్ న్యూస్:** రైతులు పండిస్తున్న చెరుకు కు మద్దతు ధర ప్రకటించి నాలుగువేల రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ తెలంగాణ చెరుకు రైతు సంఘం ఆధ్వర్యంలో బుధవారం హైదరాబాదులోని షుగర్ కేన్ కమిషనర్ కార్యాలయము వద్ద ధర్నా నిర్వహించినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జిఎస్. గోపి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెరుకు రైతులకు వెయ్యి రూపాయలు బోనస్ ను కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. అలాగే రైతులకు చెరుకు సాగులో యాంత్రికరణ డ్రిప్పు ఇరిగేషన్ సబ్సిడీ ని రైతులకు అందించాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్ర ప్రభుత్వం చెరుకుతారా నిర్ణయం పాత షుగర్ రికవరీ విధానం ఆధారంగా చేయాలని ఆయన కోరారు. తెలంగాణ రాష్ట్రంలో చెరుకు సాగు రైతులకు గిట్టుబాటు కాకపోవడంతో 2014 లో 1.5 లక్షల ఎకరాల విస్తీర్ణం నుంచి పదివేల ఎకరాల విస్తీర్ణంకు తగ్గిపోయిందని జిఎస్ గోపి విచారం వ్యక్తం చేశారు. 2014లో రాష్ట్రవ్యాప్తంగా 14 షుగర్ ఫ్యాక్టరీలు ఉంటే నేడు ఏడు ఫ్యాక్టరీలు మాత్రమే రన్నింగ్ లో ఉండి నెల రోజులు కూడా ప్రెస్సింగ్ చేసే పరిస్థితి లేదని ఆయన ఆందోళన చెందారు. 2023-24 క్రషింగ్ సీజన్లో తెలంగాణ రాష్ట్రంలో 17,24,190 టన్నుల చెరుకు 7 ఫ్యాక్టరీలలో ప్రెస్సింగ్ తెలిపారు. కేంద్ర ప్రభుత్వం చెరుకుతారకు షుగర్ రికవరీ 8.5 నుంచి 10. టు ఫైవ్ పెంచడం ద్వారా దక్షిణాది రాష్ట్రాలకు తీరని నష్టం జరిగిందని గోపి ఆందోళన చెందారు. పాత రికవరీ పద్ధతి ప్రకారం ధర నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి శోభన్, రాష్ట్ర కమిటీ సభ్యులు నరసింహారావు, రాజు, లెనిన్, రామకృష్ణ, సత్యనారాయణ రెడ్డి, బి. వెంకటేష్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా పాలన విజయోత్సవాలలో భాగంగా వనదర్శిని కార్య క్రమం, స్నేక్ షో



**మహబూబ్ నగర్, మేజర్ న్యూస్:** పర్యావరణ పరిరక్షణ, వన్య ప్రాణుల సంరక్షణ పై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. ప్రజా విజ యోత్సవాలలో భాగంగా బుధవారం అటవీ శాఖ ఆద్వర్యం లో మహబూబ్ నగర్ పట్టణం మయూరి ఎకో పార్క్ లో వనదర్శిని కార్యక్రమం, స్నేక్ షో నిర్వహించారు.జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ముఖ్య అతిథి గా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ , వన్య.ప్రాణుల సంరక్షణ విషయాల పట్ల విద్యార్థులు అవగాహన కలిగి ఉండడం అభినందించారు.జిల్లాలో పర్యాటక ప్రదేశాలు సందర్శించి విజ్ఞానం పెంపొందించు కోవాలని,జిల్లాలో పాఠశాలల్లో యువ టూరిజం క్లబ్ లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సందర్భంగా బి.ఆర్.ఆర్. డిగ్రీ,పి.జి.కళాశాల జడ్చర్ల వృక్ష శాస్త్రం అసిస్టెంట్ ప్రొఫెసర్ డా. సదా శివయ్య స్నేక్ షో నిర్వహించారు. ముఖ్యంగా పాములు ఎన్ని రకాలు, విష సర్పాలు,విష రహిత సర్పాలు, వాటి ఆహారం, పాము కాటు వేస్తే లక్షణాలు,పాములు తో పర్యావరణ సమతుల్యత వంటి అంశాల పై అవగాహన కలిగించి పాములతో లైవ్ షో నిర్వహించి అవగాహన కలిగించారు. విద్యార్థులు స్నేక్ షో చాలా ఆసక్తిగా గమనించి పాములు పట్ల చాలా విషయాలు,సందేహాలు నివృత్తి చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో డి.ఎఫ్. ఓ సత్యనారాయణ,డి.పి.ఆర్. ఓ శ్రీనివాస్, ఫ్లయింగ్ స్క్వాడ్ అటవీ అధికారి రాం మోహన్,రెడ్ క్రాస్ చైర్మన్ నట రాజ్,డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇన్ఫర్మేషన్ ఇంజనీర్ ఇస్రా లు పాల్గొన్నారు. ఎనుగొండ,అప్పన పల్లి, బోయ పల్లి,రెడ్ క్రాస్ సన్నిధి విద్యార్థులు వన దర్శిని కి విచ్చేశారు.అనంతరం అతిథులు పాఠశాలల్లో నిర్వహించిన వ్యాస రచన,వకృత్త్వం,డ్రాయింగ్ పోటీలలో గెలుపొందిన వారికి మెమెంటో లు అంద చేశారు.

## మృత్యురాలి కటుంబానికి ఎర్వ సాయి ప్రసాద్ యాదవ్ ఆర్థిక సహాయం



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చిట్యాల గ్రామం లో చింతకుంట బాల పీరమ్మ మంగళవారం మృతి చెందారు. ఇట్టి విషయాన్నీ గ్రామ యువకులు వెంకటేష్, . రమేష్,. మధు, రాజు,శ్రీను, భరత్, తిరుపతి వనపర్తి జిల్లా యువనాయకుడు శ్రీ ఎర్వ సాయి ప్రసాద్ యాదవ్ కు తెలియపర్చగా వెంటనే స్పందించిన సాయి యాదవ్ మృత్యురాలి కుటుంబానికి 5,000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.

## మృతుడి కుటుంబానికి మేఘన్న ఆర్థిక సహాయం.



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్:** శ్రీరంగాపురం మండల కేంద్రంకు చెందిన గొల్ల బుడ్డ నాగన్న నిన్న అనారోగ్యంతో మరణించడం జరిగింది. ఈ విషయం తెలుసుకున్న శ్రీరంగాపూర్ మండలం మేఘారెడ్డి యువసేన సభ్యులు శ్రీ హరి రాజు మేఘా రెడ్డి దృష్టికి తీసుకురాగా మేఘా రెడ్డి తక్షణమే స్పందించి మేఘారెడ్డి యువసేన సభ్యులను ఆదేశించగా మృతుడి కుటుంబానికి బుధవారం రోజు శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీహరి రాజు మరియు సయ్యద్ వాహిద్దిన్ ఆధ్వర్యంలో మండల కాంగ్రెస్ నాయకులు ఏదుట్ల శ్రీను మరియు కాంగ్రెస్ నాయకులు మహేష్ గౌడ్ చేతుల మీదుగా 5000/- రూపాయలు ఆర్థిక సహాయం ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ హరి రాజు ,శ్రీరంగాపూర్ మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి జె ఆశన్న, మరియు మండల కాంగ్రెస్ మండల నాయకులు సయ్యద్ వాయిద్దీన్, మరియు కాంగ్రెస్ నాయకులు శీను, మహేష్ గౌడ్ ,రాఘవేంద్ర, సుధాకర్ ,పసుల వెంకటేష్,నత్తి ముని,చింతలయ్య,నాగశేషు, చింతలి వెంకటయ్య, గణపతి, బీసన్న మరియు శ్రీహరి మిత్రబృందం తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్:** గోపాలపేట మండలం తాడిపర్తి గ్రామానికి చెందిన ఉందేకోటి బాలస్వామి అనారోగ్యంతో మృతిచెందరంతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలు పంపించాగా గ్రామ కాంగ్రెస్ నాయకులు అందజేశారు మృతి చెందిన విషయాన్ని ఉమ్మడి మండలాల ఇన్చార్జి సత్య శిలా రెడ్డి మాజీ సర్పంచ్ పేరి లోకా రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దృక్పథంతో రూపాయలు పంపించగా నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో గంధం వంశీకృష్ణ ఉప్పరి శంకరయ్య జోగు బుడ్డయ్య గొల్ల నాగశేషి రాసముని సాయిలు అంకుర్ నరసింహ మహేష్ గుడిసె స్వామి కురుమూర్తి శివ తదితరులున్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం
## పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి



**మహమ్మదాబాద్ మేజర్ న్యూస్ :** మహమ్మదాబాద్ మండల పరిధిలో మెకర్లబాద్ ముందలి తాండా గ్రామంలో రాగ్య,, గంగా బాయి యెక్క కుమారుడు ఏకలవ్య మోడల్ స్కూల్ బాలనగర్ మండలంలో సునీల్ 9వ తరగతిలో చదువుతున్నప్పుడు ప్రమాదవశాత్తు చెరువులో పడి చనిపోవడం జరిగింది ఆ కుటుంబానికి ప్రభుత్వం సాయం కోరగా ప్రభుత్వం నుండి ఆ కుటుంబానికి 5 లక్షల రూపాయలు రావడం జరిగింది పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి చేతిలో మీదుగా ఇప్పియ్యడం జరిగింది ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ శాంతి రంగ్య .%=×% అహెమద్ మెహిద్దిన్. శ్రీనివాస్. ముకుందం. భీమయ్య . తాండా వాసులు పాల్గొన్నారు.

## మండల కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ గా శ్రీనివాస్ ఎన్నిక



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** దామరగిద్ద మండల కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ఎన్నికల్లో మండల కాంగ్రెస్ యూత్ ప్రసిడెంట్ గా కంసాన్ పల్లి గ్రామానికి చెందిన శ్రీనివాస్ ను పార్టీ అధిష్టానం ఇక గ్రీవంగా ఎన్నుకున్నారు ఎన్నికల్లో విజయం సాధించిన యువనాయకునికి మండల యువకులు అభినందలు తెలిపారు.

## మండల కాంగ్రెస్ యూత్ ప్రెసిడెంట్ గా నరేష్ ఎన్నిక



**మద్దూరు మేజర్ న్యూస్ :** మద్దూరు ఉమ్మడి మండల కాంగ్రెస్ పార్టీ యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్ష ఎన్నికల్లో మండల కాంగ్రెస్ యూత్ ప్రసిడెంట్ గా నరేష్ నీ కాంగ్రెస్ పార్టీ యువ ఓటర్లు ఎన్నుకున్నారు ఎన్నికల్లో విజయం సాధించిన యువనాయకునికి మండల యువకులు అభినందలు తెలిపారు.

## మృతుని కుటుంబానికి ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం తాడిపర్తి గ్రామానికి చెందిన వందే కోటి బాలస్వామి అనారోగ్యంతో ఆ కుటుంబానికి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు చిన్నారెడ్డి ఏఐపిసి స్టేట్ కోఆర్డినేటర్ జిల్లెల ఆదిత్య రెడ్డి లు 5000 రూపాయలు పంపించగా గ్రామ నాయకులు ఆ కుటుంబానికి అందజేశారు ఈ కార్యక్రమంలో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతల చెన్నయ్య పుట్టపాకుల శంకర్ చింతల వెంకటయ్య రాములు ఎల్లయ్య వెంకటయ్య రాచర్ల నిబంధన రాచాల నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం
### బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధికార ప్రతినిధి తిరుమల లావణ్య



**చారకొండ, మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన చారకొండ రజిత ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధికార ప్రతినిధి తిరుమల లావణ్య గౌడ్ బుధవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాధిత కుటుంబానికి అండగా ఉంటామని భరోసానిచ్చారు. ఇద్దరు ఆడ పిల్లలు వారు చదువునే విధంగా సౌకర్యాలు కల్పిస్తామని హామి ఇచ్చారు. శివకుమార్ ఫౌండేషన్ అధ్వర్యంలో బిజెపి రాష్ట్ర మహిళా మోర్చా అధికార ప్రతినిధి తిరుమల లావణ్య గౌడ్ 10 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు. కార్యక్రమంలో ఐల రమేష్ గౌడ్ , బిజెపి నాయకులు చింతపల్లి కిరణ్ గౌడ్, సురకారపు అనిల్ గౌడ్ సురకారపు ప్రవీణ్ గౌడ్, పబ్బు రఘు గౌడ్, రవి నాయక్ తదితరులు ఉన్నారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలం గ్రామానికి చెందిన ఎరుకలి యాదమ్మ విద్యుత్ షా గురై మృతిచెందరంతో ఆ కుటుంబానికి వనపర్తి ఎమ్మెల్యే మెగా రెడ్డి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం కింద ప్రకటించగా నాయకులు అందజేశారు మృతి చెందిన విషయాన్ని కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు ధీర మల్లు యాదవ్ ఉమ్మడి మండలాల ఇంచార్జి సత్య శిలా రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన వెంటనే స్పందించి రూపాయలు పంపించారు గ్రామ నాయకులు అందజేశారు.

## ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలి
### - రాజ్ కుమార్ రెడ్డి
### కొల్లంపల్లి గ్రామంలో ఘనంగా అయ్యప్ప స్వామి మహా పడిపూజ



**నారాయణపేట జిల్లాప్రతినిధి మేజర్ న్యూస్ :** ప్రతిఒక్కరూ ఆధ్యాత్మిక చింతనను అలవర్చుకోవాలని భీష్మ రాజ్ ఫౌండేషన్ చైర్మన్ కే.రాజ్ కుమార్ రెడ్డి సూచించారు. నారాయణపేట జిల్లా కొల్లంపల్లి గ్రామంలో శ్రీ అయ్యప్ప స్వామి 18 మహా పడిపూజ మహెూత్సవం అయ్యప్ప స్వాముల జయజయ ద్వానాల మధ్య, భక్తుల కోలాహలం నడుమ కన్నుల పండువగా బుధవారం జరిగింది. దేవేందర్ గౌడ్ గురుస్వామి చేపట్టిన అయ్యప్ప స్వామి 18వ పడిపూజా మహెూత్సవానికి భీష్మరాజ్ ఫౌండేషన్ చైర్మన్ కే.రాజ్ కుమార్ రెడ్డి ఫౌండేషన్ సభ్యులతో కలిసి హాజరై స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొల్లంపల్లి గ్రామంలో కనివిని ఎరుగని రీతిలో అయ్యప్ప స్వామి మహా పడిపూజను నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ సభ్యులు తిప్పన్న, గోపాల్, కృష్ణ, సుదర్శన్ రెడ్డి, వెంకటేష్, శివరాజ్, శ్రీనివాస్, నర్సింహ, సంతోష్, మధుసూదన్ రెడ్డి, గురుస్వాములు, అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు.

## ఎస్.తిమ్మారెడ్డికి సేవలు మరువలేనివి



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంకు చెందిన సూర్యచంద్ర ఫౌండేషన్ అధినేత ఎస్. సూర్యమోహన్ రెడ్డి తండ్రి అయిన ఎస్.తిమ్మారెడ్డి మూడవ వర్ధంతి సందర్భంగా సూర్యచంద్ర ఫంక్షన్ హాల్ లో తిమ్మారెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలు ఎల్లవేళలా మరువలేనివని తెలిపారు. సూర్యచంద్ర పౌండేషన్ ద్వారా ఎన్నో నిరుపేద కుటుంబాలకు ఆర్థిక చేయూతని అందించి వారి హృదయంలో సిర స్థాయిగా నిలిచిపోయిన వ్యక్తిగా ఉన్నాడని తెలిపారు. ఈ కార్యక్రమంలో అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్టీసీ బస్సుల సంఖ్య పెంచాలని ధర్నా



**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ మండల కేంద్రంలో ఆర్టీసీ బస్టాండ్ లో సిపిఐ (ఎం.ఎల్ )మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యంలో ప్రయాణికులతో కలిసి ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా మాస్ లైన్పార్టీ జిల్లా నాయకులు సలీమ్ డివిజన్ నాయకులు వై.చెన్నప్ప అఖిల భారత రైతు సంఘం జిల్లా నాయకులు కృష్ణయ్య .వై రాజు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మహిళలకుఉచిత బస్సు పథకాన్ని ప్రవేశపెట్టినప్పటి నుండి ప్రయాణికుల రద్దీతో ఆర్టీసీ లో ప్రయాణికులు అస్తవ్యవస్థగా చాలా ఇబ్బందులతో ప్రయాణాలు ఉన్నాయి. రాష్ట్ర ప్రభుత్వం మూడు వేల బస్సులు అదనంగా ప్రవేశపెట్టవలసిన అవసరం ఎంతైనా ఉన్నది కానీ 3000 బస్సుల పునరుద్ధరణ రద్దు చేసింది ప్రజలకు త్రివమైన అసౌకర్యాలు ఏర్పడుతున్నది. ప్రయాణ ప్రాంగణాల్లో అసౌకర్యాల వల్ల తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. అందుకుగాను ఉచిత బస్సు పథకాన్ని నిరాటంకంగా కొనసాగించాలని బస్సుల సంఖ్యను పెంచాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో పి వై ఎల్ జిల్లా కమిటీ సభ్యుడు తిరుమలేష్.పీకే రాములు.ఎంకప్ప.మహిళలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మాజీ సీఎం వర్ధంతి వేడుకలు



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి రోశయ్య వర్ధంతి వేడుకలను బుధవారం మండల కేంద్రంలోని నెహ్రూ చౌరస్తాలో మండల క్లాస్మేట్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రోశయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం క్లాస్మేట్ క్లబ్ అధ్యక్షులు శ్రీనివాసులు మహిళ శ్రీదేవికి కుట్టు మిషన్ వితరణ చేశారు ఈ కార్యక్రమంలో సింగిల్ విండో వైస్ చైర్మన్ మామిళ్ళపల్లి యాదయ్య మాజీ ఎంపిటిసి విజయలక్ష్మి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు క్లాస్మేట్ క్లబ్ కమిటీ సభ్యులు ప్రజలు పాల్గొన్నారు.

## మరికల్ నూతన ఎస్ఐ ఏమ్ రాము




**మరికల్ మేజర్ న్యూస్:** మరికల్ పోలీస్ స్టేషన్ కు నూతన ఎస్సై ఏమ్ రాము బుధవారం ఉదయం బాధ్యతలు స్వీకరించడం జరిగింది.ఇంతకుముందు నాగర్ కర్నూల్ జిల్లా విఆర్ నుండి బదిలీపై మరికల్ ఎస్ హెచ్ ఓ గా రావడం జరిగింది. ఇంతకుముందు మరికల్ ఎస్హెచ్ఓ ఉన్న మురళి నారాయణపేట విఆర్ కు బదిలీ అయ్యారు. మరికల్ ఎస్సై ఏమ్ రాము బాధ్యతలు తీసుకున్న అనంతరం జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ ని పూల మొక్క అందించి మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది.ఎస్పీ నూతన ఎస్సైకి శుభాకాంక్షలు తెలిపి మండల పరిధిలో ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా చూడాలని ప్రజలకు అందుబాటులో ఉంటూ ఫిర్యాదులను పరిష్కరించాలని సూచించారు. ఈ సందర్భంగా మరికల్ నూతన ఎస్సై ఎం రాము మాట్లాడుతూ మరికల్ మండల ప్రజలకు అనునిత్యం అందుబాటులో ఉంటూ మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా శాంతి భద్రతలు పరిరక్షించడం జరుగుతుందని తెలిపారు.అక్రమ వ్యాపారాలు నిర్వహించే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

## మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా యం గంగాధర్.



**శ్రీరంగాపూర్ మేజర్ న్యూస్ :** మండల యూత్ కాంగ్రెస్ ఎన్నికలలో శ్రీరంగాపురం మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా శ్రీరంగాపురం గ్రామానికి చెందిన మల్లెల గంగాధర్ యాదవ్ ఘన విజయం సాధించారు. తన సమీప ప్రత్యర్థి అయిన చిన్న గౌడ్ పై 510 ఓట్ల మెజార్టీతో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా విజయం సాధించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నా విజయానికి కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు మరియు నాకు ఓటు వేసి గెలిపించిన యువకులకు ప్రత్యేకమైన ధన్యవాదాలు తెలిపారు. కాంగ్రెస్ పార్టీ అమలు చేస్తున్న హామీలను ప్రజల్లోకి తీసుకెళ్తానని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థుల విజయానికి కృషి చేస్తానని ఆయన అన్నారు.

## మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా శశికాంత్



గోపాలపేట మేజర్ న్యూస్ : గోపాల్పేట మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా మున్ననూరు గ్రామానికి చెందిన తోకల శశికాంత్ ఎన్నికయ్యారు అనంతపూర్ గ్రామానికి చెందిన కొమారి యాదగిరి పై 660 ఓట్లు మెజార్టీతో గెలిచారు మా విజయానికి కృషి చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## 6 గ్యారంటీ పథకాల పై గద్వాల సారధి ప్రభుత్వ కళాకారుల ఆట పాట

### సంక్షేమ పథకాల పాటలతో జనాలను ఆకట్టుకుంటున్న ప్రభుత్వ కళాకారులు



**ధరూర్ మేజర్ న్యూస్** : మండల పరిధిలోని వివిధ గ్రామాలలో తెలంగాణ ప్రభుత్వంలో ప్రజా పాలన కార్యక్రమం ద్వారా ఆరు పథకాలు అమలుపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు ప్రజా విజయోత్సవాల గురించి ప్రజలకు పాటల ద్వారా అవగాహన కల్పించారు. జిల్లా కలెక్టర్ బి, ఎం సంతోష్ ఆదేశాలతో డిపిఆర్ఓ అరిఫ్ యుద్దీన్ సారథ్యంలో ధరూర్ మండలం తహసీల్దార్ వెంకట్ రావు అధ్యర్యంలో జోగులాంబ గద్వాల్ జిల్లా సాంస్కృతిక సారధి అధ్యక్షులు రాహుల్ కళ బృందంచే ధరూర్ మండలంలోని అల్లపాడు. కోతులగిద్ద. చింతరేవుల గ్రామాలలో ఆట పాటలతో పర్యటించారు ప్రభుత్వం గత ఏడాది కాలంలో అమలు చేసిన ఆరు పథకాలు గురుంచి డిసెంబర్ 7 తేదీ వరకు 19 రోజులపాటు జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున ప్రజా విజయోత్సవాలను నిర్వహిస్తున్నది. ఇందులో ప్రభుత్వం అమలు చేసిన ఆరోగ్యారెంటీలలో మహిళలకు ఆర్టీసీలో ఫ్రీ బస్సు ప్రయాణం, 500 రూపాయలకు సిలిండర్, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రాజీవ్ ఆరోగ్యశ్రీ, ఇందిరా మహిళా శక్తి, 50000 ఉద్యోగాలు, రుణమాఫీ, మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు తదితర పథకాలను ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ధరూర్ మండలం తహసీల్దార్ డిప్యూటీ తహసీల్దార్ పంచాయతీ సెక్రటరీలు ప్రజలు అధికారులు, కళాకారులు భూపతి రమదేవి హజ్రత్ కృష్ణ స్వామి కేశవులు తదితరులు పాల్గొన్నారు.

## వివిధ పాఠశాలను తనిఖీ చేసిన మండల విద్యాశాఖ అధికారి రవీంద్రబాబు



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండలం కేంద్రంలోని ప్రాథమిక పాఠశాల హరిజన చెర్రీ, మరియు జెడ్పిహెచ్ఎస్ ధరూరు, మరియు మార్ల బీడు మరియు ఎంజెబిటిబిసి మరియు కేజీబీవీ కేటీ దొడ్డి పాఠశాలలను ధరూర్ మండల విద్యాధికారి రవీంద్ర బాబు సందర్శించడం జరిగింది. సందర్శనలో భాగంగా పాఠశాలలో ముఖ్యంగా మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించడం జరిగింది. నాణ్యతలో ఎలాంటి రాజీ ఉండకూడదని నాణ్యమైన ఆహారాన్ని పిల్లలకు వండాలని కూరగాయలు మరియు బియ్యం ముందర శుభ్రంగా కడిగి మరియు ఎటువంటి అపరిశుభ్రంగా లేకుండా మంచినీటితో వంటలు చేయాలని మరియు నాణ్యమైన కూరగాయలను వండాలని పుచ్చు ఉన్న వాటిని వండకూడదని వంట ఏజెన్సీల వారికి మరియు సంబంధిత పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు తెలపడం జరిగింది. ఎంఈఓ వెంబడి సి ఆర్ పి, బతుకన్న ఉన్నాడు.

## యువజన కాంగ్రెస్ జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శిగా శివకుమార్

### 1046 ఓట్లతో గెలుపొందిన శివ



**రాజాపూర్, మేజర్ న్యూస్** : యువజన కాంగ్రెస్ ఎన్నికల్లో రాజాపూర్ మండలం గుండ్లపొట్లపల్లి గ్రామానికి చెందిన కె.శివకుమార్ తమ సత్తాను చాటారు. 1046 ఓట్లతో యువజన కాంగ్రెస్ జిల్లా ఓబీసీ ప్రధాన కార్యదర్శిగా గెలుపొందారు. ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ మూడు నెలల క్రితం జరిగిన యూత్ కాంగ్రెస్ ఎన్నికల్లో తనకు ఓటు వేసి గెలిపించిన వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లేందుకు తన వంతు కృషి చేస్తానని ఈ సందర్భంగా శివకుమార్ పేర్కొన్నారు. అలాగే జడ్చర్ల శాసనసభ్యులు జనంపల్లి అనిరుధ్ రెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆడవిలో అగ్ని ప్రమాదాలపై అవగాహన




**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట మండలం ఎక్కాస్ పూర్ అడవి లోని ఏకో పార్క్ లో అటవీ శాఖ అధికారులు విద్యార్థులకు అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. బుధవారం ప్రజాపాలన విజయోత్సవాలు సందర్భంగా జిల్లా అటవీ శాఖ ఆధ్వర్యంలో ఎక్లాస్‌పూర్ ఎకో పార్క్ నందు ప్రపంచ వన్యప్రాణుల సంరక్షణ దినోత్సవాన్నిపురస్కరించుకుని వనదర్శిని, వన్యప్రాణులు, అడవిలో అగ్నిప్రమాదం, అటవీ రక్షణపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమం లో విద్యార్థులు, పాఠశాల సిబ్బంది నారాయణపేట జిల్లా ఫారెస్ట్ సిబ్బంది రేంజ్ అధికారి పి. వంశీ కృష్ణ, సెక్షన్ అధికారులు పి. పద్మారావు, కె.సత్యనారాయణ మరియు బీట్ అధికారులు యం. నవీన్, మల్లేష్ పాల్గొని ఎక్లాస్పూర్ గ్రామం లో ప్రజలకు అటవీలో జరిగే అగ్ని ప్రమాధాలు వాటి నివారణ పై గ్రామ ప్రజలకు అవగాహన కల్పించారు.

## జర్నలిస్టుల హక్కుల సాధన కోసం పాటుపడుదాం టీయూడబ్ల్యూజేఐజేయూ రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్



**మక్తల్ మేజర్ న్యూస్ :** జర్నలిస్టుల హక్కులు. డిమాండ్ల సాధన కోసం సమిష్టిగా పనిచేసి పాటు పడదామని టీయూడబ్ల్యూజే ఐజేయు రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ అన్నారు. బుధవారం పట్టణ కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో టి యు డబ్ల్యూజే ఐజేయి జిల్లా కార్యవర్గ సమావేశాన్ని జిల్లా అధ్యక్షులు నారాయణరెడ్డి అధ్యక్షతన నిర్వహించగా... ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి వల్లంపల్లి శివశంకర్, డిజిటల్ మీడియా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రఘుగణప హాజరయ్యారు. ఈ సందర్భంగా సమావేశంలో జిల్లా జర్నలిస్టుల సంక్షేమం, జర్నలిస్టుల న్యాయబద్ధమైన డిమాండ్ గా ఉన్న ప్లాట్ల సాధన, విద్యా వైద్యంపై కార్యవర్గ సమావేశంలో చర్చించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి మధు గౌడ్ మాట్లాడుతూ... జిల్లాలో అత్యధిక సభ్యత్వం కలిగిన మన యూనియన్ బలం ఎంతో ఇటీవల జరిగిన జిల్లా మహాసభలో రుజువైందన్నారు. జర్నలిస్టులకు ఏ ఆపద వచ్చిన జిల్లా రాష్ట్ర నాయకత్వం అండగా ఉంటుందని భరోసా కల్పించారు. కాగ ఇటీవల ఉట్కూరుకు చెందిన మన తెలంగాణ రిపోర్టర్ నర్సిములు రోడ్డు ప్రమాదంలో గాయపడితే ప్రెస్ అకాడమి చేర్మెన్ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ యూనియన్ రాష్ట్ర నాయకత్వం స్పందించి నిమ్స్ ఆసుపత్రిలో మెరుగైన వైద్యం అందించడంలో కృషి చేసినందుకు యూనియన్ కు ఉట్కూరు జర్నలిస్టుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాబోయే రోజుల్లో సైతం జర్నలిస్టుల సమస్యల పట్ల అన్ని విధాల కృషి చేస్తామన్నారు. అర్హత కలిగిన జర్నలిస్టులకు అక్రి డేషన్ కార్డులు అందించేందుకు యూనియన్ తరపున కృషి చేస్తామన్నారు. అనంతరం నూతన అదనపు కార్యదర్శిగా నరసింహ 99 టీవీ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సమావేశంలో టీయూడబ్ల్యూజేఐజేయు జిల్లా కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

### మంద కృష్ణ మాదిగని విమర్శిస్తే ఊరుకోం

## యం.ఆర్.పి.యస్ జిల్లా అధ్యక్షులు గోనిపాటి కళ్యాణ్ మాదిగ



**మక్తల్ మేజర్ న్యూస్ :** మందకృష్ణ మాదిగను విమర్శిస్తే ఊరుకోమని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గోనిపాటి కళ్యాణ్ మాదిగ అన్నారు. పట్టణ కేంద్రంలో మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ...1993 ఈ పుస్తకం, బి ఆర్ అంబేద్కర్ ప్రాతినిధ్యం కోరారు. 1994 లో యం.అర్.పి.యస్ ఆవిర్భావం, అంబేద్కర్ సామాజిక న్యాయ పోరాట వారసులు మాదిగలు అన్నారు.ఆయన ఆశయాన్ని వ్యతిరేకించే కొంతమంది మనువదులు కాక మరొకరు ఎలా అవుతారో చెప్పాలని. దేశ అత్యున్నత వ్యక్తికి కనీస గౌరవం ఇవ్వాలనే సోయి లేని మీరు అంబేద్కర్ ఆశయాలను కొనసాగించేందుకు అర్హులు కారు అన్నారు. వేదిక మీద ఉన్న వారిలో దాదాపు కాంగ్రెస్ పార్టీకి చెందిన వారే ఎక్కువ మంది ఉన్నారని చెప్పారు. అన్ని రాజకీయ పార్టీలు మద్దతు ఇస్తే ఎందుకు అడ్డుకుంటారు.

పంజాప్ లో 1975లోనే వర్గీకరణ అమలు చేయాలని కాంగ్రెస్ పార్టీయే దీని ప్రక్రియా ప్రారంభమైందని చెప్పారు. ఆంధ్ర ప్రదేశ్ లో తాము ఉద్యమాన్ని మొదలు పెట్టం అన్నారు. చేవెళ్ళ ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్ రాహుల్ గాంధీ,ఖర్గే మాటను పట్టించుకోని మీరు రాజీనామా చేసి ఓ పార్టీ పెట్టి పోరాట స్ఫూర్తిని తెలిపేందుకు సొంత పార్టీ పెట్టుకో,బిఆర్ఎస్ శాసన సభలో తీర్మానం చేసి కేంద్రానికి పంపింది. బిజెపి వర్గీకరణ పూర్తి మద్దతు, అగ్ర కులాల్లో అంబేద్కర్ వాదులు పెరిగారు. మలాల్లో మణువాదులు ఎక్కువైయ్యారు. బీసీ,లతో దళితుల్లో ఉన్న 59 కులాల్లో మీరు ఒంటరి వారు అవుతారని తస్మా జాగ్రత్త అని హెచ్చరించారు. అంబేద్కర్ రథాన్ని అడ్డుతగిలే వారందరూ మణువాదులు వారే మాలల్లో ఉండే

ఎస్సీ వర్గీకరణ సమర్తిస్తున్నం అని చెప్పి పార్లమెంటులో బిల్లు పెట్టేలా 2004, 2005 జడ్జీల తీర్పు, అనాడు అడ్డుకున్న మీరు మళ్ళీ సుప్రీం కోర్టు తీర్పును అడ్డుంటారు. 2024 లో 7 జడ్జీలతో కూడిన రాజ్యాంగ బద్ధమైన తీర్పు రాష్ట్రాలకు ఉందని చెప్పితే బిల్లుకు అడ్డు తగిలే మీరు దేనికి ఒప్పుకుంటారో చెప్పాలని డిమాండ్ చేశారు.కె ఆర్ నారాయణ్ దళితులు,ఆయనతో పాటు ప్రధాన మంత్రి,సుప్రీం కోర్టు తీర్పును వెలువరించింది. వర్గీకరణ వ్యతిరేక ఉద్యమం ఉత్తిదే వారి తాత ముత్తాతలు మళ్ళీ పుట్టిన వర్గీకరణ అమలు చేయకుండా ఆపలేరని ఇది కేవలం మాలలను మభ్య పెడుతున్నారని అన్నారు. అంబేద్కర్ ఫలాలను అందరికీ అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగే వారసులం మాదిగలే అన్నారు. రేవంత్ రెడ్డి ఎస్సీ వర్గీకరణ ను వెంటనే అమలు చేయాలనీ కళ్యాణ్ డిమాండ్ చేశారు.

## ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్...

### బిజెపి నాయకురాలు బాల త్రిపుర సుందరి



**రాజాపూర్, మేజర్ న్యూస్ :** ఆరు గ్యారెంటీ ల పేరుతో తెలంగాణలో గద్దెనెక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలను మోసం చేస్తుందని బిజెపి నాయకురాలు బాల త్రిపుర సుందరి ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీల వైఫల్యాలను ఎండగట్టేందుకు నేడు బుధవారం జడ్చర్ల పట్టణంలో భారీ సభకు తరలి వెళ్తున్న ర్యాలీని ఆమె ప్రారంభించారు. రాజాపూర్ మండల కేంద్రంలో ర్యాలీ ప్రారంభించిన ఆమె మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎలాంటి హామీలు నెరవేర్చకుండానే రైతు పండుగ జరుపుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. నియోజకవర్గంలోని అన్ని మండలాల నుంచి జడ్చర్లకు ర్యాలీగా వెళ్లి కాంగ్రెస్ పార్టీ బోగస్ పథకాలను ప్రజలకు వివరించనున్నట్టు త్రిపుర సుందరి తెలిపారు. ఈ సమావేశానికి బిజెపి నాయకులు ఆచారి తదితరులు హాజరుకానున్నట్లు ఆమె పేర్కొన్నారు. ఈ ర్యాలీలో రాజాపూర్ మండల కేంద్రం తో పాటు మండల పరిధిలోని పలు గ్రామాలకు చెందిన బిజెపి నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే జిఎంఆర్ ను సత్కరించిన యువ కాంగ్రెస్ నాయకులు వేముల హరీష్ రెడ్డి



**కొత్తకోట మేజర్ న్యూస్ :** నియోజకవర్గం అభివృద్ధి కార్యక్రమంలో భాగంగా వివిధ భూమి పూజ శంకుస్థాపన కార్యక్రమాలకు విచ్చేసిన ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డికి కాంగ్రెస్ యువ నాయకులు వేముల హరీష్ రెడ్డి ఆయనకు ఘన స్వాగతం పలుకుతూ శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా యువ నాయకులు హరీష్ రెడ్డి మాట్లాడుతూ బిఆర్ఎస్ అవినీతి పాలకుల చేతిలో చితికిన తెలంగాణ రాష్ట్ర ప్రజలను కాంగ్రెస్ గెలుపుతో ప్రజా సంక్షేమ పాలనలో కొనసాగడం రాష్ట్ర ప్రధానికం ఆనందం వ్యక్తం చేస్తున్నారన్నారు. మంచి పాలనాదక్షిణతో సంక్షేమ ఫలాలు అందరికీ అందేలా కార్యదీక్షలై పనిచేస్తున్న కాంగ్రెస్ నాయకులకు కార్యకర్తలకు కృతజ్ఞత అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో యువ కాంగ్రెస్ నాయకులు హరీష్ రెడ్డి తో పాటు స్థానిక మండల కాంగ్రెస్ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పీఎం విశ్వకర్మ యోజన సర్టిఫికెట్లు పొందిన అన్నాసాగర్ గ్రామస్తులు



**దామరగిద్ద మేజర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ప్రధానమంత్రి నరేంద్ర మోడీ చేతివృత్తుల చేయూత కోసం స్థాపించిన పీఎం విశ్వకర్మ పథకం కింద అన్నాసాగర్ గ్రామస్తులు గత కొన్ని రోజుల క్రితం దరఖాస్తు చేసుకోవడమైనది అందుకు కేంద్ర ప్రభుత్వం లబ్ధిదారులుగా పేర్కొంటూ బుధవారం రోజు కొంత మందికి పీఎం విశ్వకర్మ యోజన పథకం నుండి ట్రైనింగ్ సర్టిఫికెట్ అందుకోవడం జరిగింది. గ్రామస్తులు అందుకు సంతోషాన్ని వ్యక్తం చేస్తూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలియజేశారు ఇట్టి విషయంలో అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందించినటువంటి మెన్స్ రైట్స్ అసోసియేషన్ ఫౌండర్ మోహన్ రాజ్ కు అభినందనలు తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రాములు, జైది కృష్ణప్ప, నరసింహులు, మధు, నరేష్,అంజప్ప రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి గెలుపును ఏ శక్తి ఆపలేద బిజెపి నాయకులు సబ్బిరెడ్డి వెంకటరెడ్డి, పురుషోత్తం రెడ్డి



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** చందాపూర్ గ్రామంలో బిజెపి జిల్లా పార్టీ ఆదేశానుసారం బిజెపి మండల అధ్యక్షుడు వెంకటేష్ ఆధ్వర్యంలో గ్రామంలోని మూడు పోలింగ్ బూత్ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది అధ్యక్షులుగా చిన్న నరసింహ వారాల రాఘవేందర్ పోలిముని శివ లను ఎన్నుకోవడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సబ్బిరెడ్డి వెంకటరెడ్డి సర్పంచుల సంఘం మాజీ రాష్ట్ర అధ్యక్షులు పురుషోత్తం రెడ్డి హాజరై మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆచరణకు సాధ్యం కానీ 6 మోసాలు 66 అబద్ధాల పేరిట అధికారంలోకి వచ్చిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం తెలంగాణ ప్రజలను నట్టేట ముంచిందని గత పార్లమెంటు ఎన్నికల్లో వనపర్తి నియోజకవర్గంలో 63 వేల ఓట్లు సాధించడం కాంగ్రెస్ పార్టీకి సరైనబీజేపీ యే సరైన ప్రత్యామ్నాయం అని ప్రజలు గుర్తించారని ఆ దిశగా వనపర్తి నియోజకవర్గంలో రాష్ట్రంలోని మొదటి 10 స్థానాలలో నిలిచి 32 వేల సభ్యత్వాలు చేయడం జరిగిందని రాబోవు స్థానిక సంస్థల ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ జెండా ప్రతి ఊరి గ్రామపంచాయతీపై ఎగిరే విధంగా కార్యకర్తలతో కృషి చేయాలని పేర్కొన్నారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రామన్న గారి వెంకటేశ్వర్ రెడ్డి వనపర్తి మండలం ఇన్చార్జి పెద్దిరాజు జిల్లా కార్యవర్గ సభ్యులు బాలరాజు రాజశేఖర్ ఎల్లా స్వామి రామకృష్ణ శివ రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశాలకు కనీస వేతనం 18 వేలు ఇవ్వాలని కలెక్టరేట్ ముందు ధర్నా






**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్: :** ఆశా కార్యకర్తలకు పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కనీస వేతనం 18 వేల రూపాయలు ఇవ్వాలని ,సిఐటియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జి వెంకట్రామిరెడ్డి బాల్ రామ్, ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షులు బాలమణి డిమాండ్ చేశారు. రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా బుధవరం రోజు నారాయణపేట జిల్లా కలెక్టరేట్ ధర్నాలో ఆశా కార్యకర్తలను ఉద్దేశించి వారు ప్రసంగించారు. 2023 సెప్టెంబర్ 25 నుండీ అక్టోబర్ 9 వరకు 15 రోజులు పాటు రాష్ట్రవ్యాప్త సమ్మె సందర్భంగా అప్పటి వైద్య కమిషనర్ డైరెక్టర్ శ్రీనివాసరావు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని ,కాంగ్రెస్ ప్రభుత్వం తన మేనిఫెస్టోలో పేర్కొన్న ఆశాలకు కనీస వేతనం 18000 అమలు చేయాలని డిమాండ్ చేశారు. రెండు సంవత్సరాలుగా పెండింగులున్న లెప్రసి సర్వే బిల్లును వెంటనే విడుదల చేసిన తర్వాతనే లెప్రసి సర్వే ప్రారంభించాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం కావస్తున్న ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం ముందుకు రాకపోవడం శోచనీయమని అన్నారు. బడుగు బలహీన వర్గాల ఆరోగ్యాలను కాపాడుతూ 24 గంటల పాటు పనిచేస్తున్న ఆశా కార్యకర్తలను నిర్లక్ష్యం చేయడం తగదని అన్నారు. 2024 ఫిబ్రవరి 9 వైద్య కమిషనర్ గారితో జరిగిన చర్చల్లో 50 లక్షల రూపాయల ఇన్సెరెన్స్ సౌకర్యం కల్పిస్తామన్న హామీని , అంత్యక్రియల ఖర్చులు 50 వేల రూపాయలు, రిటర్మెంట్ బెనిఫిట్ కల్పిస్తామని నిర్దిష్టమైన హామీ ఇచ్చి నేటికీ నెరవేర్చడం లేదని విమర్శించారు.ధర్నా తర్వత 13 పిహెచ్సి ల ఆశా నాయకుల బృందంతో కల్సి కలెక్టరేట్ వెల్లి ఎ ఓ జయసుధ గారికి వినతిపత్రం అందజేసారు ఆశలకు సంవత్సరంలో 20 రోజులు వేతనంతో కూడుకున్న క్యాజువల్ లీవులు ఇవ్వాలని. ఎ ఎన్ ఎం ట్రైనింగ్ పూర్తి చేసిన ఆశలకు ఓపెన్ పోస్టులలో ప్రమోషన్స్ సౌకర్యం కల్పించాలి వేటేజ్ మార్కులు ఇవ్వాలి . ఆశాలకు పారీతోషికం లేని పనులు అప్పజెప్ప వద్దు .ఒకవేళ అప్పజెప్పితే వాటి కూడా పారితోషికం నిర్ణయించి అమలు చేయాలి. 2021 జిల్లా జూలై నుండి డిసెంబర్ వరకు ఆరు నెలల పిఆర్సి ఏరియాస్ ను వెంటనే చెల్లించాలి. ఆశాలకు పనిభారం తగ్గించాలి. తదితర డిమాండ్లతో కూడుకున్న వినతిపత్రం కలెక్టరేట్ జయసుధ కి అందజేశారు. జిల్లా నాయకులు, గోవిందరాజ్, జోషి,ఆశా యూనియన్ జిల్లా కార్యదర్శి గౌరమ్మ మట్లాడారు ఆశా యూనియన్ ,జిల్లా నేతలు అనురాధ, షభేరా బేగం,గోవిందమ్మ, స్వాతి, రాధిక,నాగమణి ,తదితరులతొ పాటు జిల్లావ్యాప్తంగా వివిధ పి హెచ్ సి పరిధిలలోని ఆశాలు పాల్గొన్నారు.

## వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి -ఎస్ఐ వెంకటేశ్వర్లు



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** జిల్లా కేంద్రంలో వాహనదారులు, ప్రజలు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని ఎస్సై వెంకటేశ్వర్లు తెలిపారు. బుధవారం రోజు ఎస్ఐ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో ట్రాఫిక్ నిబంధనలు పాటించని వాహనాలపై, షాపుల ముందల రాంగ్ పార్కింగ్ చేసిన వాహనాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి 86 ఈ చాలెన్ లు నమోదు చేసి 36,000/- రూపాయల జరిమానా విధించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ... నారాయణపేట జిల్లా కేంద్రంలో రహదారులపై షాపుల ముందల రోడ్లపై వాహనాలను నిల్పరాదని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని షాపుల యజమానులకు తెలిపారు. అలాగే వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు తప్పకుండా పాటించాలని కోరారు. వన్ వే రోడ్డు ఉన్న కానీ, వాహనాలను రాంగ్ రూట్లో, ఆపోజిట్ రూట్లో నడిపిస్తున్నారని అలా వెళ్లడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని, అలాగే టౌన్ లో సౌండ్ పొల్యూషన్ వచ్చే బైక్ లకు పెద్ద పెద్ద సౌండ్ వచ్చే సైలెన్సర్స్ ని ఉపయోగించి ర్యాష్ గా డ్రైవింగ్ చేయడం జరుగుతుంది అలాంటి వారిపై కేసులు నమోదు చేస్తామని చెప్పారు. ముఖ్యంగా వాహనాలకు ఇన్సూరెన్స్ కలిగి ఉండాలని ఇన్సూరెన్స్ లేకపోవడం వల్ల రోడ్డు ప్రమాదాలు జరిగితే ఇంట్లో పెద్ద దిక్కు కోల్పోవడం జరుగుతుందని, కావున ప్రతి ఒక్కరు వాహనాలకు ఇన్సూరెన్స్, తగిన పత్రాలు కలిగి ఉండాలని, నెంబర్ ప్లేట్లను తప్పకుండా కలిగి ఉండాలని ఒక వాహనానికి సంబంధించిన నెంబర్ ప్లేట్ ను ఇంకో వాహనానికి ఉపయోగిస్తే చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. కార్ల ఆధాలకు బ్లాక్ ఫిలిం ఉపయోగించరాదు అని కోరారు. చిన్న చిన్న పిల్లలకు వాహనాలను ఇవ్వరాదని మైనర్లకు వాహనాలను ఇస్తే వాళ్ల తల్లిదండ్రులపై కేసు నమోదు చేయడం జరుగుతుందని హెచ్చరించారు. అలాగే త్రిబుల్ రైడింగ్ వాహనాలు నడిపితే, మద్యపానం సేవించి వాహనాలు నడిపితే కేసులు నమోదు చేస్తామని ఎస్ఐ గారు హెచ్చరించారు. వాహనదారులు ట్రాఫిక్ నిబంధనలు పాటించి సురక్షితంగా తమ గమ్యస్థానాలకు చేరుకోవాలని ఎస్ఐ గారు కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ 2 కృష్ణ దేవ్, మహిళా ట్రైనీ ఎస్సై టి రేవతి, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి శ్రేణులందరూ నరేంద్ర మోడీ అడుగుజాడల్లో నడవాలి. బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావ్ నామాజీ



**మక్తల్ మేజర్ న్యూస్ :** బిజెపి శ్రేణులందరూ నరేంద్ర మోడీ అడుగుజాడల్లో నడవాలని బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావు నామాజీ అన్నారు. భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షుల ఆదేశాలమేరకు బుధవారం పట్టణ కేంద్రంలో బీజేపీ శ్రేణులు బైక్ ర్యాలీ నిర్వహించి, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కూడలిలో కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశానికి బిజెపి రాష్ట్ర క్రమశిక్షణ సంఘం సభ్యులు నాగురావ్ నామాజీ హాజరై మాట్లాడుతూ... బీజేపీ పార్టీ అధ్యక్షుడు కిషన్ రెడ్డి విడుదల చేసిన చార్జిషీట్ పైన కాంగ్రెస్ పార్టీ చేతగాని తనాన్ని, అసమర్థ నాయకత్వాన్ని ఎండగట్టి, భారతదేశం సుభిక్షముగా ఉండాలంటే బిజెపి శ్రేణులు అందరూ నరేంద్రమోడి అడుగుజాడల్లో నడవాలని, రాబోయే ఎన్నికలలో బీజేపీ పార్టీని గెలిపించాలని బీజేపీ శ్రేణులకు నాగురావు నామాజీ పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పగడాకుల శ్రీనివాసులు,బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బంగ్లా లక్ష్మీకాంత్ రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి భాస్కర్, ప్రసన్న బలరాంరెడ్డి, కర్నేస్వామి, శంకరోళ్ల రవికుమార్, ఓబులాపూర్ నారాయణ, జయానంద్ రెడ్డి, విద్యాసాగర్, రాజశేఖర్ రెడ్డి, రాంమాధవ్, లక్ష్మీకాంత్ రెడ్డి , కనకరాజు, మల్లేష్, అంజి ముదిరాజు, మనోహర్, జగన్నాథం, మిలిటరీ హన్మంత్ బీజేపీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## రేవల్లి మండలంలోని రహదారుల సమాస్యలు ఎమ్మెల్యే కు పట్టవా, బీజేపీ మండల అధ్యక్షుడు అజయ్ గౌడ్



**రేవల్లి మేజర్ న్యూస్ :** ప్రత్యేక రాష్ట్రము ఏర్పడి పది సంవత్సరాల దాటినా కూడా మండల పరిధిలో అధ్వనంగా ఉన్న రహదారుల సమస్యలు ఎమ్మెల్యే మేఘ రెడ్డి కీ తెలియవా అని బీజేపీ మండల అధ్యక్షుడు అజయ్ గౌడ్ అన్నారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ అప్పటి సమైక్య ఆంధ్రప్రదేశ్ లో ఉన్నపుడు 35 సంవత్సరాల నుండి మండలం ఉన్న రహదారులు వేయడానికి అప్పుడు ఎమ్మెల్యే గా ఉన్న నాగం జనార్దన్ రెడ్డి ఉన్నపుడు గాని,2004 లో వనపర్తి నియోజకవర్గం వర్గానికి మారిన తర్వాత చిన్నా రెడ్డి ఎమ్మెల్యే గా, రావుల చంద్రశేఖర్ రెడ్డి ఎమ్మెల్యే గా , మాజీ మంత్రి నిరంజన్ రెడ్డి లు ఎవరు కూడ రేవల్లి ప్రాంతాన్ని సరిగ్గ పట్టించుకోలేదు, రేవల్లి కొత్త మండలం ఏర్పాటు అయినా తర్వాత కూడా నాయకులు ఎవరు కూడా రహదారులు సమస్య పట్టించుకున్న పాపాన పోలేదు, ఉన్న రహదారుల పని మొత్తం పూర్తి చేయకుండా, గుంతలు, బ్రిడ్జు వేయాల్సిన దగ్గర వేయాకుండ వేరే ప్రాంతాల దగ్గర వేసి తాత్కాలిక రోడ్లు, గూనలు వేశారు, ఈ వర్షాకాలం లో అకస్మాత్తుగా వర్షాలు కురిసినా సందర్భంలో మూడు పర్యాయలు సుమారు అయిదు రోజుల వరకు వాహనాదరులు రాకపోకలకు ఇబ్బందులు పడిన కూడ పట్టించుకునే నాధుడే లేడు అన్నారు.ఇప్పటికన్నా ప్రస్తుత ఎమ్మెల్యే మేఘారెడ్డి స్పందించి మండల పరిధిలోని ప్రధాన రహదారి, అన్ని గ్రామాల నుండి మండల కేంద్రానికి వెళ్లే రహదారులు గుంతలు, సమస్యలు లేకుండా నూతనంగా ఏర్పాటు చేయాలి అని పార్టీ తరపున డిమాండ్ చేస్తున్న అని అజయ్ గౌడ్ తెలిపారు.అలాగే గ్రామాలకు బస్సు సౌకర్యం సర్రిగ్గా లేక ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం నుండి రేవల్లి మీదుగా జిల్లా కేంద్రం వనపర్తి కి వెళ్ళడానికి ప్రతి రోజు అయిదు బస్సులు అవసరం ఉండగ, నాగర్ కర్నూల్ డిపో కు చెందిన రెండు బస్సులు మాత్రమే నడుస్తున్నాయి.అందువల్ల రేవల్లిలోని గవర్నమెంట్ ఆసుపత్రి కీ వచ్చే వైద్య సిబ్బంది కీ, రోగులకు అలాగే మండలంలో పని చేసే ఇతర ఉద్యగులు ,ఉపాధ్యాయులకు, బస్సుల సౌకర్యాల లేక ఇబ్బందులు ఉన్నాయి.ప్రస్తుత ఎమ్మెల్యే మేఘారెడ్డి ఇప్పటికైన చొరవ తీసుకోని వనపర్తి లేదా నాగర్ కర్నూల్ డిపో నుండి అయిదు బస్సులు నడిచే విధంగా చేసి ప్రయాణికుల సమస్య తీర్చాలని కోరుతున్నాను అన్నారు.

## నాగర్ కర్నూల్ జిల్లా నూతన డీఈవోగా బాధ్యతలు స్వీకరించిన ఎ. రమేష్ కుమార్



**నాగర్ కర్నూల్ ఎడ్యుకేషన్ మేజర్ న్యూస్ :** నాగర్ కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారిగా ఎ. రమేష్ కుమార్ బుధవారం బాధ్యతలు స్వీకరించారు. నాగర్ కర్నూల్ కలెక్టరేట్ కార్యాలయంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేశారు. అనంతరం డీఈఓ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన డీఈఓ ఎ. రమేష్ కుమార్ కు కార్యాలయ ఏసీ రాజశేఖర్ రావు, పర్యవేక్షకులు నాగేందర్, జిల్లా సైన్స్ అధికారి రాజశేఖర్ రావు, సెక్టోరియల్ అధికారులు, పలువురు కార్యాలయ అధికారులు సిబ్బంది పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. రాజన్న సిరిసిల్ల జిల్లా డీఈవోగా పనిచేస్తూ ఎ. రమేష్ కుమార్ బదిలీపై నాగర్ కర్నూల్ జిల్లాకు డీఈవోగా వచ్చారు.

## డాక్టర్ శ్రావణ్ కుమార్ బాధ్యతల స్వీకరణ



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి నూతనంగా మెడికల్ ఆఫీసర్ డాక్టర్ శ్రావణ్ కుమార్ నిన్న బుధవారం బాధ్యతలు స్వీకరించారు.అనంతరం ఆస్పత్రి సిబ్బంది ఆయనను ఘనంగా సన్మానించారు.ఈకార్యక్రమంలో ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాల నిర్మూలనకు కృషి చేయాలి

### - కో-ఆర్డినేటర్ ఎం శ్రీనివాస్ యాదవ్

### -విముక్త భారతదేశంపై ప్రజలకు అవగాహన



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి ప్రతి ఒక్కరూ బాల్య వివాహాల నిర్మూలనకు కలిసికట్టుగా కృషి చేయాలని కోనేరు సంస్థ అసిస్టెంట్ కోఆర్డినేటర్ ఎం శ్రీనివాస్ యాదవ్ అన్నారు. బుధవారం మండల పరిధిలోని చిన్నముద్దునూర్ గ్రామ పంచాయితీ దగ్గర కోనేరు సంస్థ మరియూ హెల్త్ డీపట్మెంట్ అధ్వర్యంలో "బాల్య వివాహా విముక్త భారతదేశం" అనే అంశంపై ప్రజలకూ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చైల్డ్ ట్రాఫికింగ్ ,చైల్డ్ సెక్సువల్ అబ్యూస్, చైల్డ్ మ్యారేజ్, బాల్య వివాహాలు చెస్తే వచ్చే నష్టాల గురించి వివరించారు. 18 సంవత్సరాల లోపు పిల్లలకు వివాహాలు చేయరాదని,21 సంవత్సరాలలోపు మగపిల్లలకు వివాహాలు చేస్తే చట్టరీత్య నేరమని అన్నారు.అందరు గర్భిణీ స్త్రీలు పౌష్టిక ఆహారం తప్పని సరిగ్గా తీసుకోవాలని పుట్టిన వెంటనే 21 రోజుల లోపు గ్రామ పంచాయితీలో కానీ హస్పిటల్లో కానీ జనన రిజిస్ట్రేషన్ చేసుకొని బర్త్ సర్టిఫికేట్ తీస్కోవాలని కోరారు. ఈ కార్యక్రమము లో కోనేరు సంస్థ ఏరియా కో ఆర్డినేటర్ ఎం శ్రీనివాస్ యాదవ్, ఏ ఎన్ ఎం పద్మా, ఎం ఎల్ హెచ్ పి డాక్టరు కల్పన, కోనేరు సంస్థ కమ్యూనిటి సోషల్ మొబైలేజర్ రజిత, నిరంజన్ ,జానకిరామ్ , రాణి ,మహా దేవమ్మ, బంగారయ్య, నరసింహరెడ్డి, వేమిరెడ్డి, లక్షమమ్మ, హెల్త్ అసిస్టంట్ బాలస్వామి, తది తరులు పాల్గొన్నారు.

# మండలంలో జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి పర్యటన,

### - కేజీబీవీ పాఠశాలతో పాటు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వరి కొనుగోలు కేంద్రం, ఆకస్మికంగా సందర్శన





**రేవల్లి మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి బుధవారం మండలంలో పర్యటించరు. ఈ కలెక్టర్ మండల పరిధిలో ఉన్న ప్రభుత్వ పాఠశాలల్లో అందించే మధ్యాహ్న భోజనం ముందుగా సూపర్ వైజర్లు తినాలని, ఆ తర్వాతే పాఠశాల విద్యార్థులకు వడ్డించాలని అధికారులకు సూచించారు. ముందుగా కలెక్టర్ రేవల్లి మండల కేంద్రంలోని కేజీబీవీ పాఠశాల ను పరిశీలించారు. కేజీబీవీలో విద్యార్థినిలకు భోజనం అందించే వంట సామాగ్రిని భద్రపరిచిన గదిని తనిఖీ చేసి, అక్కడ ఉన్న రిజిస్టర్లను పరిశీలించారు. స్టాక్ వచ్చినప్పుడు తప్పకుండ వాటి వివరాలు రిజిస్టర్ లో ఎంట్రీ చేయాలని చెప్పారు. విద్యార్థుల సమక్షంలోనే స్టాక్ ను దించుకోవాలని సూచించారు. వంట సామాగ్రి కి సంబంధించిన వస్తువులు ఎక్స్పైరి డేట్ తప్పనిసరిగా చెక్ చేయాలని చెప్పారు. ఈ సందర్భంగా కలెక్టర్ ఆదర్శ్ సురభి మధ్యాహ్నం విద్యార్థులతో కలిసి సహపంక్తి భోజనం చేశారు.కలెక్టర్ మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం ముందుగా సూపర్ వైజర్లు తిన్న తర్వాతే విద్యార్థులకు వడ్డించాలని సూచించారు. ఒకవేళ ఆహారం రుచికరంగా లేకపోతే తిరిగి మళ్ళీ వండి విద్యార్థులకు వడ్డించాలని చెప్పారు. విద్యార్థులకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని సూచించారు.అనంతరం తల్పునూరు గ్రామంలోని జెడ్పి పాఠశాల కు వెళ్ళి పరిశీలించారు. పాఠశాలలో విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా తరగతి గధులకు తలుపులు, కిటికీలు,పాఠశాల కాంపౌండు కు గేట్ ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీడీఓ ను ఆదేశించారు.అలాగే పాఠశాలలో మరుగుదొడ్ల నిర్మాణానికి తగు చర్యలు తీసుకోవాలని సూచించారు.సమీపంలో ఉన్న వరి ధాన్యం కొనుగోలు



కేంద్రానికి వెళ్లి పరిశీలించరు. వరి కొనుగోలు కేంద్రాలలో రైతులు తెచ్చిన ధాన్యంకు నిర్దేశించిన తేమ శాతం వచ్చిన వెంటనే తూకం వేసి లోడ్ చేయాలని కలెక్టర్ సూచించారు. రైతులకు ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులు పీపీసీ కి ధాన్యం తెచ్చిన తర్వాత రిజిస్టర్ లలో ఎంట్రీ చేయాలని, తూకం వేసిన తర్వాత తప్పకుండా ట్యాబ్ ఎంట్రీ కూడా చేయాలని సూచించారు. మండలంలోని ప్రతి సెంటర్లో కూడా ఇదే విధంగా అన్ని రిజిస్టర్లు మెయింటైన్ చేయడంతో పాటు తాలు లేకుండా చేసేందుకు ఫ్యాన్లను కూడా అందుబాటులో ఉంచాలని ఏపీఎంకు సూచించారు.ఈ పర్యటన లో కలెక్టర్ వేంట జెడ్పి సీఈవో యాదయ్య, డిపిఆర్ఓ సీతారాం, రేవల్లి తహసిల్దార్ లక్ష్మీదేవి, ఆర్ ఐ శంకర్,ఎంపీడీవో నరసింహారెడ్డి,ఎం ఈ ఒ బాల్ రెడ్డి, ఉపాధ్యాయులు సిబ్బంది, తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

# ఇందిరమ్మ రాజ్యంలో ప్రజా సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు

### - బోనస్ వల్ల రైతులకు ఎకరాకు పదివెలు లాభం

### - కొత్తకోట మున్సిపల్ విస్తృత పర్యటనలో దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి



**కొత్తకోట మేజర్ న్యూస్ :** కొత్తకోట మున్సిపాల్ పట్టణ కేంద్రంలో కల్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, సీఎం రిలీఫ్ ఫండ్ లబ్ధిదారులకు స్థానిక నాయకులు అధికారులతో కలిసి దేవరకద్ర ఎమ్మెల్యే జి.మధుసూదన్ రెడ్డి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జియంఆర్ గారు మాట్లాడుతూ...ఇందిరమ్మ రాజ్యం రావాలని ప్రజలంతా కోరుకుని దీవించడంతో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిందని.. గత బిఆర్ఎస్ ప్రభుత్వం విధ్వంసం చేసిన ఆర్థిక వ్యవస్థను చక్క దిద్దుతున్నామన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడ్డా 48 గంటల్లోనే ఆరు గ్యారంటీల్లో రెండింటిని మహిళలకు ఉచిత బస్ సౌకర్యం, 10 లక్షల ఆరోగ్యశ్రీ బీమా పెంపు అమలు చేశామన్నారు. అదేవిధంగా రూ.500 లకే గ్యాస్ సిలిండర్, 200 యూనిట్ల ఫ్రీ కరెంట్‌ను అందిస్తున్నట్లు గుర్తు చేశారు. రైతులకు ఇచ్చిన హామీల మేరకు రెండు లక్షల రుణమాఫీ చేస్తూ.. వరి ధాన్యానికి క్వింటాలుకు రూ.500 బోనస్ రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. సన్న వడ్లకు క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ అందించడం వల్ల రైతులకు ఎకరాకు దాదాపు పదివేల రూపాయలు రైతులకు లాభం చేకూరిందని తెలిపారు. అనంతరం కొత్తకోట మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ కార్మికులకు పీపీఈ శానిటేషన్ కిట్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొని కార్మికులకు శానిటేషన్ కిట్లను అందజేశారు. కొత్తకోట మున్సిపాలిటీ 7వవార్డ్ లో తీవ్ర నీటి ఎద్దడి నెలకొనడంతో ఎమ్మెల్యే నిధులతో బోర్ వేయించి బోరు మోటార్ ను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే జిఎంఆర్ తోపాటు స్థానిక కాంగ్రెస్ నాయకులు అధికారులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి జిల్లా ఎస్పీ



**నారాయణపేట టౌన్ మేజర్ న్యూస్:** విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలని ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ తెలిపారు. వాలీబాల్ లో నేషనల్ కు సెలెక్ట్ అయిన గుండుమల్ జెడ్ పి హెచ్ ఎస్ స్కూల్ లో 7 వ తరగతి చదువుతున్న విద్యార్థిని కే. లావణ్య వాలీబాల్ కోచ్ సాదిక్ లను జిల్లా ఎస్పీ శ్రీ యోగేష్ గౌతమ్ ల్లా ఎస్పీ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. మెదక్ లోని చేగుంట లో రాష్ట్రస్థాయి సిఎం కప్ పోటీల్లో పాల్గొని జాతీయస్థాయిలో 7తేది నుండి 16 తేది వరకు ఉత్తరప్రదేశ్ లోని వారణాసిలో జరిగే జాతీయస్థాయిలో పాల్గొనడం జరుగుతుందని అందుకు ఎస్పీ విద్యార్థిని, విద్యార్థి తండ్రి నగేష్ ను కోచ్ ఎండి సాధిక్ ను అభినందించి శాలువాతో సన్మానించడం జరిగింది. విద్యార్థిని జాతీయస్థాయిలో రాణించాలని శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ గారు మాట్లాడుతూ... విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించి జాతీయస్థాయిలో గెలువలని కోరారు. క్రీడల్లో పాల్గొనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు ఉందని, విద్యార్థులకు స్పోర్ట్స్ కోటాలో ప్రభుత్వ ఉద్యోగాలు వస్తాయని అలాగే రాష్ట్ర స్థాయి జాతీయస్థాయిలో క్రీడలలో పాల్గొనాలని ఎస్పీ తెలిపారు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య www.suryaa.com
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, కౌకుంట్ల, మూసాపేట, అడ్డాకుల, భూత్పూర్
గద్వాల జిల్లా : ఉండవెల్లి, కేటిదొడ్డి, గట్టు, రాజోలి, మల్దకల్, ఇటిక్యాల, వడ్డేపల్లి, మానోపాడు
నారాయణపేట జిల్లా : నారాయణపేట ప్రతినిధి, రూరల్, ఊట్కూర్, గుండుమాల్
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757